ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!
WWW.SUBHODAYAMDAILY.COM
అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 22, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శుక్రవారం - 11 - ఏప్రిల్ - 2025

# ఈసారి జగన్ 2.0 పాలన చూస్తారు

## వైఎస్సార్‌సీపీ కార్యకర్తను చూసినా బాబుకు భయమే: వైఎస్ జగన్



వివరాలు 2లో..

- వైఎస్సార్‌సీపీ కార్యకర్తను చూసినా బాబుకు భయమే: వైఎస్ జగన్
- ప్రతి కార్యకర్తకు జగన్ భరోసాగా ఉంటాడు
- సంక్షోభం ఉన్నా, ఏరోజూ సాకులు వెతుక్కోలేదు
- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మొదటి బీజం కర్నూలు జిల్లా నల్లకాలువలోనే పడింది.
- విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో పూర్తి తిరోగమనం కనిపిస్తోంది.

అమరావతి : జగన్ మంచి చేశాడు కాబట్టి చంద్రబాబు మరింత చేస్తాడని ప్రజలు నమ్మారని.. కానీ, నిత్యం అబద్ధాలతోనే ఇప్పుడు ఆయన నెట్టుకొస్తున్నారని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. మంచి చేశాం కాబట్టే ఇవాళ వైఎస్సార్‌సీపీ నేతలు గర్వంగా ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నారని ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారాయన. గురువారం తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో జరిగిన భేటీలో వైఎస్ జగన్ మాట్లా డుతూ.. రాష్ట్రంలో ఇవాళ ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో చూస్తున్నాం. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మొదటి బీజం కర్నూలు జిల్లా నల్లకాలువలోనే పడింది. కేవలం ఇచ్చిన మాటకోసం.. మిగతా..2లో

> చంద్రబాబుగారూ.. ప్రజలకు మంచి చేయొచ్చు కదా?. ఇచ్చిన హామీలను నెరవేర్చొచ్చు కదా?. ఇంతలా దిగజారిపోవాల్సిన అవసరం ఉందా?. ఏపీ పూర్వపు బిహార్ రాష్ట్రంలా తయారయ్యింది. అసలు చంద్రబాబు ఎందుకు ఇవన్నీ చేస్తున్నారు?. ఇంత అప్రజాస్వామికంగా ఎందుకు చేస్తున్నారు?. ఎందుకంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటే చంద్రబాబు భయం.

> రాజకీయ అవసరాలకోసం గతంలో ఇష్టం వచ్చినట్లు మేనిఫెస్టో ఇచ్చేవారు. అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని చెత్తబుట్టలో వేసేవారు. మనం వచ్చాక, మేనిఫెస్టోను ఒక పవిత్రమైన గ్రంథం మాదిరిగా భావించాం. ప్రతి అంశాన్నీ నెరవేర్చాలని తపన, తాపత్రయం పడ్డాం. కోవిడ్ ఉన్నా సరే అన్ని హామీలను నెరవేర్చాం. సంక్షోభం ఉన్నా, ఏరోజూ సాకులు వెతుక్కోలేదు. 99శాతం పైచిలుకు హామీలను నెరవేర్చాం. గడపగడపకూ ప్రతి ఇంటికీ వెళ్లాం. ఇన్ని చేసినా మనం ఓటమి చెందాం.

## ప్రతి పేదవాడు ఆయనను గుర్తు చేసుకుంటారు



2లో

- రూ. 2కే బియ్యం అంటే ఎన్టీఆర్, రైతు బాంధవుడు అంటే వైఎస్సార్ గుర్తుకు వస్తారన్న సీఎం
- అలాగే యంగ్ ఇండియా తన బ్రాండ్ అన్న రేవంత్ రెడ్డి
- పోలీసులకు యంగ్ ఇండియా స్కూల్ ముఖ్యమైందన్న రేవంత్ రెడ్డి

## పురందేశ్వరికి కొత్త బాధ్యతలు

### ఏపీ కేంద్రంగా మోదీ మార్క్ రాజకీయం..!!



అమరావతి : ఏపీలో రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. కూటమిలో మూడు పార్టీలు భాగస్వాములుగా కొనసా గుతూనే.. సొంతగా బలం పెంచుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. వరుసగా మూడో సారి కేంద్రం లో అధికారంలోకి వచ్చిన ప్రధాని మోదీ ఈ సారి దక్షిణాది పైన ప్రత్యేకంగా గురి పెట్టారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నారు. అందులో భాగంగా తాజాగా తెలుగు వ్యక్తి కి పార్టీ జాతీయ అధ్యక్ష పదవి ఇచ్చే ఆలోచన చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. మరో వైపు ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి పదవి విషయంలోనూ ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.

మోదీ మార్క్ నిర్ణయాలు

ప్రధాని మోదీ మిషన్ -2029 ప్రారంభించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఈ సారి మెజార్టీ సీట్లు సాధించాలని

## టారిఫ్‌ల అంశాన్ని భారత్ జాగ్రత్తగా హ్యాండిల్ చేస్తోంది: పీయూష్ గోయల్



2

ముంబయి: అమెరికా సుంకాల విషయంలో భారత్ చాలా తెలివిగా వ్యవహరిస్తోందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. అమెరికాతో వాణిజ్యాన్ని రెండున్నర రెట్లు పెంచుకోవడంపై తాము దృష్టి సారించామని పేర్కొన్నారు. వివిధ దేశాలపై విధించిన సుంకాలను ట్రంప్ 90 రోజుల పాటు నిలిపివేసిన వేళ ఆయన ముంబయిలో విలేకరులతో మాట్లాడారు. ఇరు దేశాలపై మధ్య ద్వైపాక్షి సంబంధాలను, సులభతర వాణిజ్యం కోసం ప్రధాని నరేంద్రమోదీ, అమెరికా అధ్యక్షుడు మిగతా..2లో

## భారత్‌కు చేరుకున్న ముంబై ఉగ్రదాడి కేసు నిందితుడు తహవ్వుర్ హుస్సేన్ రాణా



2

- అమెరికా నుంచి అతనిని తీసుకొచ్చిన ప్రత్యేక విమానం
- ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో భద్రత కట్టుదిట్టం
- తీహార్ జైలుకు తరలించేందుకు బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని సిద్ధం చేసిన అధికారులు

## మందుబాబులకు షాక్.. ఆరోజు హైదరాబాద్‌లో వైన్ షాపులు బంద్




2

హైదరాబాద్ : హైదరాబాద్ లోని మందుబాబులకు నగర కమిషనర్ సీవీ ఆనంద్ షాక్ ఇచ్చారు. ఈనెల 12వ తేదీన నగరంలోని వైన్ షాపులన్నీ బంద్ చేస్తున్నట్లు ప్రకటించారు. హనుమాన్ జయంతి సందర్భంగా హైదరా బాద్ కమిషనరేట్ పరిధి లోని మద్యం దుకాణాలన్నీ మూసి వేయాలని ఆదేశించారు.

## మమతా బెనర్జీకి కోర్టు ధిక్కార నోటీసు.. ఎందుకంటే



2

కోల్‌కతా: పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చిక్కుల్లో పడ్డారు. రాష్ట్ర స్కూల్ సర్వీస్ కమిషన్ రిక్రూట్‌మెంట్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బహిరంగంగా విమర్శించడంపై ఆమెకు కోర్టు ధిక్కార నోటీసు జారీ అయింది. స్వచ్ఛంద సంస్థ 'ఆత్మదీప్' తరపున న్యాయవాది సిద్ధార్థ్ దత్తా ఈ నోటీసులు జారీ చేశారు.

## కంచ గచ్చిబౌలి భూములు హెచ్‌సీయూవే.. సీసీఎల్‌ఏకు 2012లోనే కలెక్టర్ లేఖ: హరీశ్‌రావు



వివరాలు 2లో..

- చెట్లను కొట్టివేయాలంటే ముందస్తు అనుమతి తీసుకోవాలన్న హరీశ్ రావు
- ఒక్కో చెట్టుకు రూ. 400 డిపాజిట్ చేశాకే కొట్టాలన్న హరీశ్ రావు
- జీహెచ్‌ఎంసీ 2011లో లక్ష చెట్లను నాటిందన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే

## తెలంగాణ పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టండి.. మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపు



2లో

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పర్యాటక విధానంతో దేశంలో ఎక్కడ లేని విధంగా ఆతిథ్య రంగంలో అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం ముంబయి పోవై లేక్‌లో జరిగిన దక్షిణాసియా 20వ హొటల్స్ ఇన్వెస్ట్‌మెంట్ కాన్ఫరెన్స్‌లో మంత్రి జూపల్లి పాల్గొన్నారు. ప్రఖ్యాత హొటల్స్, ట్రావెల్స్ సంస్థల ప్రతినిధులతో మంత్రి జూపల్లి ప్రత్యేకంగా సమావేశమై తెలంగాణ ఆతిథ్య రంగంలో పెట్టుబడులు పెట్టి పర్యాటక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆహ్వానించారు.

## ఒక్కో సీఎంకి ఒక్కో బ్రాండ్... నా బ్రాండ్ 'యంగ్ ఇండియా ' - సీఎం రేవంత్ రెడ్డి

### అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది తమ ప్రభుత్వ బ్రాండ్

- "నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరింది
- ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం
- నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు




హైదరాబాద్ : నా బ్రాండ్ యంగ్ ఇండియా అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉం దన్నారు.

> ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని గుర్తు చేశారు. అందుకు అనుగుణంగానే ఏర్పాటు చేసి ప్రారంభించామని చెప్పారు. ఆనాడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీల పునాదులు పడ్డాయని సీఎం రేవంత్ గుర్తు చేశారు. "నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరింది.

# చైనాకి అమెరికా సుంకాల సెగ.. ఇండియాకి డిస్కౌంట్ కు సిద్ధం!



- చైనాపై భారీ టారిఫ్ లు విధించిన డొనాల్డ్ ట్రంప్
- భారత్ కు దగ్గరయ్యేందుకు రెడీ అవుతున్న చైనా
- భారత్ తో కలిసి పని చేసేందుకు సిద్ధమన్న జిన్ పింగ్

న్యూఢిల్లీ :అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ సుంకాల కారణంగా చైనా ఇబ్బందుల్లో పడింది. తాజాగా ట్రంప్ చైనాపై సుంకాలను 125%కి పెంచారు. దింతో అమెరికా చైనా నుండి మిగతా..2లో

## ఉప ప్రధానిగా నీతీశ్ కుమార్..? త్వరలో ప్రధాని మోదీ ప్రకటన..!



2లో

న్యూఢిల్లీ : బీజేపీ నేత, మాజీ కేంద్ర మంత్రి అశ్విని కుమార్? చౌబే సంచలన వ్యాఖ్యలు చేశారు. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్? కుమార్ ఉప ప్రధాని కావాలని ఆయన ఆకాంక్షించారు.ఇది తన వ్యక్తిగత నిర్ణయం అని ఓ సమావేశంలో తెలిపారు. ఆయన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. మిగతా..2లో

## బీ అలర్ట్.. తెలంగాణలో మళ్లీ భూకంపం..? అమరావతి వరకు ఎఫెక్ట్..!



2

హైదరాబాద్: తెలంగాణలో త్వరలో భూకంపం రాబోతోందని.. ఎపిక్ ఎర్త్‌క్వేక్ అంచనా వేసింది. తమ పరిశోధన ప్రకారం.. తెలంగాణలోని రామ గుండం సమీపంలో భూకంపం వచ్చే అవకాశం ఉందని స్పష్టం చేసింది. దీని ప్రభావం రాష్ట్రంలోని వరంగల్, హైదరాబాద్ వరకు ఉంటుందని వివరించింది.

## త్వరలో మరో మహమ్మారి.. డబ్ల్యూహెచ్‌ఓ హెచ్చరిక



2

న్యూఢిల్లీ : కొవిడ్ తరహా మహమ్మారుల సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రపంచదేశాలకు ముందస్తు సన్నద్ధత అవసరమని ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అథనామ్ హెచ్చరించారు. మరోమహమ్మారి ముప్పు తప్పదని, అది త్వరలో రావొచ్చు.. మిగతా..2లో

# ప్రతి పేదవాడు ఆయనను గుర్తు చేసుకుంటారు

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ : ఐటీ కంపెనీలు, హైటెక్ సిటీని చూసినప్పుడు నారా చంద్రబాబునాయుడు గుర్తుకు వస్తారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మొట్టమొదటిసారి రూ. 2కే ఎన్టీఆర్ బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారని, దానిని తీసుకున్న ప్రతి పేదవాడు ఆయనను గుర్తు చేసుకుంటారని అన్నారు. జలయజ్ఞం, రైతుబాంధవుడుగా వైఎస్సార్ ప్రజల మదిలో నిలిచిపోతారని అన్నారు. తన బ్రాండ్ యంగ్ ఇండియా అని ఆయన స్పష్టం చేశారు. విశ్లేషకులు, విమర్శకులు, ప్రజలకు తాను ఒక్కటే చెప్పదలుచుకున్నానని, యంగ్ ఇండియానే తన బ్రాండ్ అని ఆయన అన్నారు. ఎలాంటి బ్రాండ్ లేకుండా, గుర్తింపు లేని ముఖ్యమంత్రిగా ఉంటారా అని కొందరు తనను ప్రశ్నిస్తున్నారని, దానికి సమాధానంగా యంగ్ ఇండియా తన బ్రాండ్ అని చెబుతున్నానని అన్నారు. రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో ఆయన యంగ్ ఇండియా పోలీసు స్కూల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలీసులకు యంగ్ ఇండియా స్కూల్ ఎంతో ముఖ్యమైనదని అన్నారు. పోలీసు శాఖపై తనకు స్పష్టమైన అవగాహన ఉందని తెలిపారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని అన్నారు. కేజీ టు పీజీ వరకు నిధుల విషయంలో ఎలాంటి ఆటంకాలు ఉండవని హామీ ఇచ్చారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూలుకు రూ. 100 కోట్లతో కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిధుల విషయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు.

# పురందేశ్వరికి కొత్త బాధ్యతలు
# ఏపీ కేంద్రంగా మోదీ మార్క్ రాజకీయం..!!

మొదటి పేజి తరువాయి

లక్ష్యంగా ఫిక్స్ అయ్యారు. అందులో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో కొత్త వ్యూహాలు అమ లు చేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్షుల నియామకం పైన నిర్ణయానికి వచ్చినా.. పార్టీ జాతీయ అధ్యక్షుడు పదవి విషయంలో ఆచి తూచి వ్యవహరిస్తున్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన వ్యక్తికే పార్టీ జాతీయాధ్యక్ష పదవి దక్కుతుందని చెబుతున్నారు. ఇప్పటికే తెలంగాణ నుంచి కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి పేరు ప్రస్తావనకు రాగా, మంత్రిగా కొనసాగేందుకే ఆయన మొగ్గ చూపినట్లు సమాచారం. దీంతో, ఇప్పుడు ఏపీ నుంచి ఇద్దరి పేర్లు పరిశీలనలో ఉన్నాయి.

ఏపీ కేంద్రంగా రాజకీయం

బీజేపీ అధ్యక్ష పదవి విషయంలో ఈ సారి ఆరెస్సెస్ నేపథ్యం క్రియాశీలకం కానుంది. పార్టీ అధ్యక్ష పదవి విషయంలో మహిళకు ఇవ్వాలనే ఆలోచన సైతం చర్చకు వచ్చినట్లు సమాచారం. అయితే, మహిళకు బీజేపీ పగ్గాలు దక్కుతాయా అనే చర్చ పార్టీలో కొనసాగుతోంది. ఇప్పుడు ఈ అంశమే ఢిల్లీ కేంద్రంగా సంచలనంగా మారింది. ఇదే సమయంలో జాతీయ అధ్యక్షుడితో పాటుగా లోక్ సభ లో డిప్యూటీ స్పీకర్ పదవి పైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. తొలుత ఈ పదవి మిత్రపక్షాలకు ఇవ్వాలని భావించారు. అయితే, జాతీయ స్థాయిలో మారుతున్న సమీకరణాలతో దక్షిణాది నుంచి తమ పార్టీకి చెందిన వారికే డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. వచ్చే వారం ఈ మేరకు నిర్ణయం జరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.

అమరావతికి కేంద్రం ఊహించని వరం - కీలక మలుపు..!!

పురందేశ్వరికి కొత్త బాధ్యతలు

ఇక, ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా ఉన్న పురందేశ్వరికి ప్రమోషన్ దక్కనున్నట్లు పార్టీ ముఖ్య నేతల సమాచారం. రాష్ట్ర అధ్యక్ష పదవి విషయంలో సామాజిక సమీకరణాలను పార్టీ పరిశీలన చేస్తోంది. అందులో భాగంగా పురందేశ్వరిని మార్చాలని నిర్ణయిస్తే లోక్ సభ డిప్యూటీ స్పీకర్ పదవి ఖాయం కానున్నట్లు భావిస్తున్నారు. హిందీ, ఇంగ్లీషు భాషల్లో ప్రావీణ్యం.. పార్లమెంట్ వ్యవహారాల పైన ఉన్న అనుభవంతో పురందేశ్వరికి డిప్యూటీ స్పీకర్ పదవి ఇస్తారని ఢిల్లీ ముఖ్య నేతల్లో తాజాగా చర్చ మొదలైంది. ఏపీలో సొంతంగా ఎదిగేందుకు ఇదే సరైన సమయంగా భావిస్తున్న ప్రధాని మోదీ అటు కేంద్రం నుంచి రాష్ట్రానికి తోడ్పాటు అందిస్తూనే.. ఏపీలోని ప్రస్తుత రాజకీయ పరిణా మాలను తమకు అనుకూలంగా మలచుకునే వ్యూహాలు అమలు చేస్తున్నారు. అందులో భాగంగా ఏపీ కేంద్రంగా వచ్చే వారం కీలక నిర్ణయాలు వెలువడే అవకాశం కనిపిస్తోంది.

# టారిఫ్‌ల అంశాన్ని భారత్ జాగ్రత్తగా హ్యాండిల్ చేస్తోంది: పీయూష్ గోయల

మొదటి పేజి తరువాయి

ట్రంప్ సమక్షంలో ఇరు దేశాలు ఫిబ్రవరిలోనే ఓ ఒప్పందం చేసుకున్నాయని గోయల్ అన్నారు. దీనివల్ల ఇరు దేశాల వాణిజ్యం 500 బిలియన్ డాలర్లకు చేరుతుందన్నారు. గతంతో పోలిస్తే ఈ మొత్తం రెండున్నర రెట్లు అధికం అన్నారు. దీనివల్ల మరింత మంది ఉద్యోగ అవకాశాలు వస్తాయని, దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పీయూష్ గోయల్ పేర్కొన్నారు.

ఆధార్ కార్డు జేబులో పెట్టుకోనక్కర్లేదు.. క్యూఆర్ కోడ్‌తో తక్షణ వెరిఫికేషన్

ప్రస్తుతం ఇరు దేశాల మధ్య వాణిజ్య చర్చల్లో పురోగతి ఉందని, ఇందులో భారత్‌దే పైచేయి అని పీయూష్ గోయల్ పేర్కొన్నారు. అంతకుముందు వాణిజ్య ఒప్పందాలపై పరిశ్రమ వర్గాల ప్రతినిధులతో భేటీ అయిన ఆయన.. వాణిజ్యం గురించి మాట్లాడారు. ప్రభుత్వానికి దేశ ప్రయోజనాలే ముఖ్యమని, వికసిత భారత్ 2047 లక్ష్యాన్ని చేరుకోవడంలో ఈ ద్వైపాక్షిక ఒప్పందం దోహదపడుతుందని పీయూష్ గోయల్ అన్నారు.

# మమతా బెనర్జీకి కోర్టు ధిక్కార నోటీసు.. ఎందుకంటే

మొదటి పేజి తరువాయి

ఎస్ఎస్‌సీ రిక్రూట్ మెంట్‌లో అవకతవకలు జరిగాయంటూ 26,000 మంది టీచర్ల నియామకాలను రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును ఏప్రిల్ 3న సుప్రీంకోర్టు సమర్థించింది.

సుప్రీం తీర్పుపై బహిరంగ వ్యాఖ్యలు

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఏప్రిల్ 8న బహిరంగంగా మమతాబెనర్జీ తప్పుపట్టడం అత్యున్నత న్యాయస్థానానికి ఉన్న అథారిటీని బలహీనపరచడమేనంటూ ఆమెకు పంపిన నోటీసులో స్వచ్ఛంద సంస్థ పేర్కొంది. సుప్రీంకోర్టుకున్న అధికారాలను ఉద్దేశ్యపూర్వకంగా ధిక్కరించినట్టు స్పష్టమవుతోందని, తీర్పును వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని ప్రోత్సహించే విధంగా ఆమె వ్యాఖ్యలు ఉన్నాయని ఈ నోటీసు పేర్కొంది. కాగా, 26,000 మంది టీచర్ల నియమకాల రద్దును మమతా బెనర్జీ ఇటీవల సవాలు చేస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. "ఎవరి ఉద్యోగమైనా ఊడబెరికే హక్కు ఎవరికుంటుంది? ఎవరికీ ఉండదు. మా ప్లాన్ 'ఏ' రెడీగా ఉంది, బి,సి,డి,ఈ కూడా రెడీగా ఉంది. ఈ మాట అన్నందుకు నన్ను జైలులో పెట్టొచ్చు. అయినా ఖాతరు చేయను" అని మమతా బెనర్జీ అన్నారు. కోర్టు నిర్ణయం వెనుక "కుట్ర" ఉందని కూడా ఆరోపించారు. విద్యావ్యవస్థను నాశనం చేయడమే లక్ష్యమని, అర్హులైన టీచర్లను దొంగలు, అనర్హులుగా ముద్రవేసే ప్రయత్నం జరుగుతోందని అన్నారు.

# మందుబాబులకు షాక్.. ఆరోజు హైదరాబాద్‌లో వైన్ షాపులు బంద్

మొదటి పేజి తరువాయి

ఈ నెల 12వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 13వ తేదీ ఉదయం 6 గంటల వరకు షాపులు మూసివేయాలని సూచించారు. మద్యం దుకాణాలు మాత్రమే కాదు.. కల్లు కాంపౌండ్ లు, బార్‌లు కూడా మూసివేయాలని సీపీ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. జంటనగరాల్లో ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయని తెలిపారు. ఇందుకు అందరూ సహకరించాలని కోరారు. ప్రజలంతా ఆనందోత్సాహాల మధ్య హనుమాన్ జయంతి జరుపుకోవాలని సీపీ సూచించారు. పండుగ పూట ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ఈ నేపథ్యంలో ముందస్తుగా హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరామ నవమి సందర్భంగా ఏప్రిల్? 6వ తేదీన కూడా రాష్ట్రవ్యాప్తంగా వైన్? షాపులను మూసివేసిన విషయం తెలిసిందే.

# భారత్‌కు చేరుకున్న ముంబై ఉగ్రదాడి కేసు నిందితుడు తహవ్వుర్ హస్సేన్ రాణా



న్యూఢిల్లీ : 2008 ముంబై ఉగ్రవాద దాడి కేసులో ప్రధాన నిందితుడైన తహవ్వుర్ హస్సేన్ రాణా భారత్‌కు చేరుకున్నాడు. అతడిని అమెరికా నుండి తీసుకువచ్చిన ప్రత్యేక విమానం గురువారం మధ్యాహ్నం ఢిల్లీ విమానాశ్రయంలో ల్యాండ్ అయింది. అక్కడి నుండి అతడిని అధికారులు ప్రత్యేక భద్రత నడుమ తీహార్ జైలుకు తరలించనున్నారు.రాణాను తరలించేందుకు బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని సిద్ధం చేశారు. తహవ్వుర్ రాణా రాక నేపథ్యంలో ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు.పాకిస్థాన్‌లో జన్మించిన తహవ్వుర్ హుస్సేన్ రాణా కెనడా పౌరసత్వం కలిగి ఉన్నాడు. తనను భారత్‌కు అప్పగించవద్దంటూ అతను పలుమార్లు అమెరికా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించినప్పటికీ నిరాశే ఎదురైంది. రాణా పిటిషన్‌ను కోర్టు కొట్టివేయడంతో, అతడిని తీసుకు వచ్చేందుకు భారత్ నుండి ప్రత్యేక బృందం అమెరికాకు వెళ్లింది. భారత బృందానికి రాణాను అప్పగించిన అనంతరం, అతను తమ కస్టడీలో లేడని అమెరికా ఫెడరల్ ప్రిజన్స్ బ్యూరో స్పష్టం చేసింది.

# ఈసారి జగన్ 2.0 పాలన చూస్తారు

మొదటి పేజి తరువాయి

ఎందాకైనా వెళ్లాం. ఆ ప్రస్థానంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది. బలమైన పార్టీగా వైయస్సార్‌సీపీ ఎదిగింది. ఆరోజు నుంచీ నాతోనే మీరంతా అడుగులు వేశారు. పార్టీ పెట్టినప్పటినుంచి ఇప్పటివరకూ నాతోనే ఉన్నారు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయతే మన పార్టీ సిద్ధాంతం. విలువలకు, విశ్వసనీయతకు అర్థం చెప్పిన పార్టీ వైఎస్సార్‌సీపీ. ఈ రెండు పదాలే పార్టీని నడిపించాయి. గట్టిగా ఈ సిద్ధాంతాన్ని నేను నమ్ముతాను. నాలో ఈరెండింటిని చూసి నాతోపాటుగా మీరంతా అడుగులో అడుగు వేశారు. రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజం. ఇవ్వాల్టికీ కూడా వైఎస్సార్‌సీపీకి చెందిన ఏ నాయకుడైనా గర్వంగా కాలర్ ఎగరవేసుకుని ప్రజల వద్దకు వెళ్లగలడు. ప్రతి కుటుంబాన్ని చిరునవ్వుతో పలకరించి ఆశీస్సులు తీసుకునే కెపాసిటీ మన నాయకులకు మాత్రమే ఉంది. మనం రాకముందు రాజకీయాలు ఒకలా ఉండేవి. మనం వచ్చిన తర్వాత రాజకీయాలకున్న అర్థాన్ని మార్చాం. ఇచ్చిన మాటకు ఎవరైనా కట్టుబడి ఉండాలని చెప్పాం. రాజకీయ అవసరాలకోసం గతంలో ఇష్టం వచ్చినట్టు మేనిఫెస్టో ఇచ్చేవారు. అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని చెత్తబుట్టలో వేసేవారు. మనం వచ్చాక, మేనిఫెస్టోను ఒక పవిత్రమైన గ్రంథం మాదిరిగా భావించాం. ప్రతి అంశాన్నీ నెరవేర్చాలని తపన, తాపత్రయం పడ్డాం. కోవిడ్ ఉన్నా సరే అన్ని హామీలను నెరవేర్చాం. సంక్షోభం ఉన్నా, ఏరోజూ సాకులు వెతుక్కోలేదు. 99శాతం పైచిలుకు హామీలను నెరవేర్చాం. గడపగడపకూ ప్రతి ఇంటికీ వెళ్లాం. ఇన్ని చేసినా మనం ఓటమి చెందాం. చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మారు. ప్రతి ఇంటికీ తన మనుషులను చంద్రబాబు పంపాడు. కరపత్రాలు, బాండ్లు చంద్రబాబు పేరిట పంచారు. ప్రతి వర్గాన్నీ మోసం చేశారు. దీనివల్ల పదిశాతం ప్రజలు చంద్రబాబును నమ్మారు. జగన్ చేశాడు కాబట్టి, చంద్రబాబుకూడా చేస్తాడని నమ్మారు. జగన్‌కన్నా ఎక్కువ చేస్తానని చంద్రబాబు చెప్పిన మాటలను నమ్మారు. చంద్రబాబు మారాడేమోనని ప్రజలు నమ్మారు. అందుకే 50శాతం నుంచి 40శాతానికి మన ఓటు షేరు తగ్గింది. కానీ, చంద్రబాబు వచ్చి 11 నెలలు అయిపోయింది. రెండు బడ్జెట్లు పెట్టాడు. చంద్రబాబు నాయుడు హామీలు నెరవేరుస్తాడని ఆశగా ఎదురుచూస్తున్నారు. మాట ఇచ్చాను కాని, ఇప్పుడు భయం వేస్తుందని చంద్రబాబు ఇప్పుడు అంటున్నారు. రాష్ట్రానికున్న అప్పులపై అబద్ధాలు చెప్తున్నారు. ప్రతిరోజూ అబద్ధాలు చెప్తునే ఉన్నారు. జగన్ ఉన్నప్పుడు నాలుగువేళ్లూ నోట్లోకి వెళ్లాయని ప్రజలు అనుకున్నారు. ఇప్పుడు ఉన్న ప్లేటును చంద్రబాబు లాగేశాడని అనుకుంటున్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో పూర్తి తిరోగమనం కనిపిస్తోంది. ఆరోగ్యశ్రీకి రూ.3,500 కోట్లు బకాయి పెట్టారు. దీంతో వైద్యం చేయలేమని ఆస్పత్రులు చెప్తున్నాయి. ఏ రైతుకూ గిట్టుబాటు ధర రావడంలేదు. రైతులకు పెట్టుబడి సహాయం అందడంలేదు. ఫీజు రియింబర్స్‌మెంట్, వసతి దీవెన అందడంలేదు. పరిపాలనలో పారదర్శకత పూర్తిగా పక్కకు పోయింది. రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన కొనసాగుతోంది. అవినీతి విచ్చలవిడిగా కొనసాగుతోంది. ప్రతి గ్రామంలోనూ మద్యం షాపులు, బెల్టుషాపులు యధేచ్చగా వెలిశాయి. పేకాట క్లబ్బులు, ఇసుక, మట్టి, మైనింగ్ మాఫియాలు నడుస్తున్నాయి. వ్యవస్థలన్నీ పూర్తిగా నాశనం అయిపోయాయి. చంద్రబాబు పాలనలో ఆరు నెలలు తిరక్కముందే ప్రజలకు తోడుగా మనం నిలబడాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రజల తరఫున పోరుబాట పట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఎప్పటికీ పార్టీ శ్రేణులు, నాయకులు కలిసికట్టుగా నిలవాలి. గ్రామస్థాయి నుంచి వ్యవస్థీకృతంగా పార్టీ ఉండాలి. ప్రతి సమస్యలోనూ ప్రజలకు తోడుగా నిలవాలి. చంద్రబాబుగారూ.. ప్రజలకు మంచి చేయొచ్చు కదా?. ఇచ్చిన హామీలను నెరవేర్చొచ్చు కదా?. ఇంతలా దిగజారిపోవాల్సిన అవసరం ఉందా?. ఏపీ పూర్వపు బిహార్ రాష్ట్రంలా తయారయ్యింది. అసలు చంద్రబాబు ఎందుకు ఇవన్నీ చేస్తున్నారు?. ఇంత అప్రజాస్వామికంగా ఎందుకు చేస్తున్నారు?. ఎందుకంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటే చంద్రబాబు భయం. వైయస్సార్ సీపీ కార్యకర్త అంటే కూడా చంద్రబాబుకు భయం. చంద్రబాబు హామీల అమల్లో, పాలనలో ఘోరంగా విఫలమయ్యారు. టీడీపీ కేడర్, నాయకులు ప్రజల దగ్గరకు వెళ్లే పరిస్థితి లేదు. ప్రజలకు దగ్గరకు వెళ్తే కచ్చితంగా నిలదీస్తారు. ఇలాంటి పరిస్థితుల మధ్య మనం యుద్ధం చేస్తున్నాం. కష్టాలు అనేవి శాశ్వతంగా ఉండవు. పార్టీ నాయకులు, కార్యకర్తలు గట్టిగా నిలబడాలి. మన పార్టీ కచ్చితంగా అధికారంలోకి వస్తుంది. ఈసారి జగన్ 2.%వా% పాలన కచ్చితంగా మీరు చూస్తారు. ప్రతి కార్యకర్తకు జగన్ భరోసాగా ఉంటాడు. విలువలు, విశ్వసనీయతకు దర్పణంలా పార్టీని నిలుపుదాం అని ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలతో వైఎస్ జగన్ అన్నారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి, మేయర్ బీవై రామయ్య, మాజీ ఎమ్మెల్యేలు శ్రీదేవి, శిల్పా రవి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్ సహా పలువురు నేతకు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## చైనాకి అమెరికా సుంకాల సెగ.. ఇండియాకి డిస్కౌంట్ కు సిద్ధం!

మొదటి పేజి తరువాయి

దిగుమతి చేసుకునే వస్తువులపై 125% సుంకం ఛార్జ్ చేస్తుంది. ఈ కారణంగా చైనా కంపెనీలు భారీ నష్టాలను చవిచూడాల్సి రావొచ్చు. చైనా అమెరికాకు ఎలక్ట్రానిక్ భాగాలతో సహా పెద్ద సంఖ్యలో ఉత్పత్తులను విక్రయిస్తుంది, ఇవి చైనా ఆర్థిక వ్యవస్థను పెంచుతుంది, కానీ ఇప్పుడు కష్టంగా మారింది. 5% డిస్కౌంట్ ఆఫర్: అమెరికన్ మార్కెట్ కఠినంగా మారిన తర్వాత చైనా కంపెనీలు ఇప్పుడు భారతదేశంపై దృష్టి పెట్టాయి. దింతో చైనా కంపెనీలు భారతదేశానికి మరిన్ని డిస్కౌంట్లను అందిస్తున్నాయి. %జు% నివేదిక ప్రకారం, అమెరికాతో సుంకాల యుద్ధంతో ఆందోళన చెందుతున్న చైనా ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీదారులు ఇప్పుడు భారతదేశానికి మరిన్ని డిస్కౌంట్లు అందించడానికి సిద్ధంగా ఉన్నాయి.

డిస్కౌంట్ ద్వారా పెద్ద రిలీఫ్

చైనా ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీదారులు భారతీయ కంపెనీలకు మొత్తం ఎగుమతులపై 5% డిస్కౌంట్ అందిస్తున్నాయి. ఈ విభాగంలో ఇప్పటికే తక్కువ మార్జిన్లు ఉన్నందున ఈ డిస్కౌంట్ పెద్ద రిలీఫ్ అవుతుంది. చైనా నుండి వచ్చే ఎలక్ట్రానిక్స్ భాగాలను రిఫ్రిజిరేటర్లు, టీవీలు, స్మార్ట్‌ఫోన్‌ల వంటి ఎలక్ట్రిక్ వస్తువులలో ఉపయోగిస్తారు. డిమాండ్ పెంచడానికి భారతీయ తయారీదారులు చైనా నుండి అందుకుంటున్న డిస్కౌంట్ల ప్రయోజనాలను కస్టమర్లకి అందించవచ్చని భావిస్తున్నారు. ఒకవేళ ఇదే జరిగితే రాబోయే రోజుల్లో రిఫ్రిజిరేటర్ల నుండి స్మార్ట్‌ఫోన్‌ల వరకు ప్రతిదీ చౌకగా మారవచ్చు. అమెరికా తర్వాత చైనాకు భారతదేశం అతిపెద్ద మార్కెట్ కాబట్టి చైనా అమెరికాకు స్మార్ట్‌ఫోన్‌లు, కంప్యూటర్లు, బొమ్మలు, దుస్తులు, వీడియో గేమ్‌లు, లిథియం-అయాన్ బ్యాటరీలు, హీటర్లు, ఫర్నిచర్, ప్లాస్టిక్ ఉత్పత్తులు, ఆటోమోటివ్ విడిభాగాలు, ఆక్సెసోరిస్, వైద్య పరికరాల వరకు చాలా ఉత్పత్తులను విక్రయిస్తుంది.

## ఉప ప్రధానిగా నీతీశ్ కుమార్..?త్వరలో ప్రధాని మోదీ ప్రకటన..!

మొదటి పేజి తరువాయి

ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఈ విషయం హాట్? టాపిక్? గా మారింది. జేడీయూ అధినేత నీతీశ్ కుమార్‌ను ఉపప్రధానిగా చూడాలనుకుంటున్నానని బీజేపీ నేత మాజీ కేంద్ర మంత్రి అశ్విని కుమార్? చౌబే అన్నారు. "NDA కు నీతీశ్ కుమార్ అనేక సేవలు చేశారు. ఎన్డీయే కూటమికి ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివి. ఆయన సేవలను గుర్తించి ఆయనకు డిప్యూటీ పీఎం పదవి ఇవ్వాలని నా కోరిక. అదే జరిగితే.. బిహార్ నుంచి ఉప ప్రధాని అయిన రెండో వ్యక్తిగా నీతీశ్ చరిత్ర లిఖిస్తారు" అని చౌబే అన్నారు. అంతకుముందు బిహార్ నుంచి బాబూ జగ్జీవన్ రామ్ ఉపప్రధానిగా పనిచేశారు.

ఉప ప్రధాని పోస్ట్ ఏంటి..?

ఉప ప్రధాని పదవి.. భారతదేశంలో రాజ్యాంగబద్ధమైన పదవి కాదు. ప్రస్తుతం భారత ఉపప్రధాని లేరు. చివరగా లాల్ కృష్ణ అద్వానీ ఉప ప్రధానిగా ఎన్నికయ్యారు. అద్వానీ పదవీకాలం తరువాత 2004 మే 23 నుండి ఈ పదవి ఖాళీగా ఉంది. ఇప్పటివరకు ఏడుగురు వ్యక్తులు దేశ ఉప ప్రధాని పదవిని అలంకరించారు. వల్లభాయ్ పటేల్, మొరార్జీ దేశాయ్, చౌదరి చరణ్ సింగ్,జగ్జీవన్ రామ్, యశ్వంతరావు చవాన్, దేవి లాల్,లాల్ కృష్ణ అద్వానీ.. లాంటి ప్రముఖులు ఉప ప్రధాని పదవిలో ఉన్నారు.

## త్వరలో మరో మహమ్మారి.. డబ్ల్యూహెచ్ఓ హెచ్చరిక

మొదటి పేజి తరువాయి



లేదా ఆలస్యంగా రావొచ్చు.. కానీ రావడం ఖాయం. ఇది సైద్ధాంతిక ప్రమాదం కాదు.. అంటువ్యాధి సంబంధితమైనది అని తెలిపారు. మహమ్మారుల ఒప్పందంపై ఇంటర్ గవర్నమెంటల్ సంప్రదింపుల విభాగం 13వ సమావేశంలో టెడ్రోస్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కొవిడ్-19 భయానక అనుభవాలను గుర్తుచేశారు. భవిష్యత్లో వచ్చే మహమ్మారి పరిస్థితులు శాంతించేవరకు వేచివుండదని నొక్కిచెప్పారు. మరొక మహమ్మారి 20 ఏళ్లలోపు సంభవించొచ్చు.. లేదా రేపే చుట్టుముట్టొచ్చు.. కానీ ఈ పరిస్థితి తలెత్తడం మాత్రం తథ్యం అని చెప్పారు. రాబోయే ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు మనం సిద్ధంగా ఉండాలి. కొవిడ్ ఎంత విధ్వంసం సృష్టించిందో మీరంతా చూశారు. లక్షలాది మంది మరణించారు. మనుషులు ప్రాణాలతోపాటు, ఆర్థిక వ్యవస్థ కూడా ఛిన్నాభిన్నమైంది. ఒక్క అమెరికా ఆర్థికవ్యవస్థే 10 ట్రిలియన్ డాలర్లు నష్టపోయిందని చెప్పారు. కొవిడ్ తరహా మహమ్మారుల సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రపంచదేశాలకు ముందస్తు సన్నద్ధత అవసరమని ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అథనామ్ హెచ్చరించారు. మరోమహమ్మారి ముప్పు తప్పదని, అది త్వరలో రావొచ్చు.. లేదా ఆలస్యంగా రావొచ్చు.. కానీ రావడం ఖాయం. ఇది సైద్ధాంతిక ప్రమాదం కాదు.. అంటువ్యాధి సంబంధితమైనది అని తెలిపారు. మహమ్మారుల ఒప్పందంపై ఇంటర్ గవర్నమెంటల్ సంప్రదింపుల విభాగం 13వ సమావేశంలో టెడ్రోస్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కొవిడ్-19 భయానక అనుభవాలను గుర్తుచేశారు. భవిష్యత్లో వచ్చే మహమ్మారి పరిస్థితులు శాంతించేవరకు వేచివుండదని నొక్కిచెప్పారు.

## బీ అలర్ట్.. తెలంగాణలో మళ్లీ భూకంపం..? అమరావతి వరకు ఎఫెక్ట్..!

మొదటి పేజి తరువాయి

అటు ఏపీలోని అమరావతి వరకు ఈ భూకంప తీవ్రత ఉండొచ్చని అంచనా వేసింది. మహారాష్ట్ర వరకు దీని ప్రభావం ఉంటుందని స్పష్టం చేసింది. ఎపిక్ ఎర్త్‌క్వేక్.. గతంలో కొన్ని ప్రాంతాల్లో భూకంపం వస్తుందని ముందుగానే అంచనా వేసింది. ఆ అంచనాలు కొన్నిసార్లు నిజమయ్యాయి. తెలంగాణలో భూకంపాలు.. వాటి తీవ్రత.. డిసెంబర్ 4, 2024- ములుగు జిల్లా మేడారం వద్ద 5.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఇది గత 50 ఏళ్లలో తెలంగాణలో నమోదైన బలమైన భూకంపాలలో ఒకటి. దీని ప్రభావం హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో కూడా కనిపించింది. డిసెంబర్ 7, 2024- మహబూబ్‌నగర్ జిల్లా దాసరిపల్లి వద్ద 3.0 తీవ్రతతో మరో భూకంపం సంభవించింది. ఇది స్వల్ప తీవ్రత కలిగినది. జూన్ 13, 1969- భద్రాచలం ప్రాంతంలో 5.3 తీవ్రతతో భూకంపం వచ్చింది.,2020 ఏప్రిల్ 24- ఆసిఫాబాద్‌లో 4.8 తీవ్రతతో భూకంపం సంభవించింది.2021 జనవరి 26- పులిచింతల వద్ద 4.8 తీవ్రతతో భూకంపం నమోదైంది. 1983- మేడ్చల్‌లో 4.5 తీవ్రతతో భూకంపం వచ్చింది. తీవ్రత తక్కువే.. తెలంగాణ సాధారణంగా తక్కువ భూకంప తీవ్రత కలిగిన జోన్-2లో ఉంది. అయితే.. గోదావరి పరివాహక ప్రాంతంలో ఫాల్ట్ జోన్ ఉండటం వల్ల.. అప్పుడప్పుడు భూకంపాలు సంభవించే అవకాశం ఉంది. రిక్టర్ స్కేలుపై 5 కంటే ఎక్కువ తీవ్రత కలిగిన భూకంపాలు తెలంగాణలో చాలా అరుదుగా వస్తాయి.. అని నిపుణులు వివరిస్తున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలోనే.. 'భూమి ఉపరితలం అనేక పెద్ద, చిన్న పొరలతో నిర్మితమై ఉంటుంది. ఈ పొరలు నిరంతరం కదులుతూ ఉంటాయి. ఈ కదలికల వల్ల ఒత్తిడి పెరిగి, ఆ ఒత్తిడి ఒక్కసారిగా విడుదలైనప్పుడు భూకంపాలు సంభవిస్తాయి. గోదావరి పరివాహక ప్రాంతం అనేక భౌగోళిక పగుళ్లను కలిగి ఉంది. ఈ పగుళ్ల వెంబడి కదలికలు భూకంపాలకు కారణం కావచ్చు' అని నిపుణు చెబుతున్నారు. మార్పులకు గురైన కారణంగా.. 'గోదావరి నది ప్రవహించే ప్రాంతం ఒకప్పుడు భౌగోళికంగా చాలా మార్పులకు గురైంది. నది లోయ ఏర్పడటం, భూమి నిర్మాణం మారడం వల్ల అక్కడ బలహీనమైన ప్రాంతాలు ఏర్పడి ఉండవచ్చు. ఈ బలహీనమైన ప్రాంతాల్లో ఒత్తిడి పెరిగినప్పుడు భూకంపాలు వచ్చే అవకాశం ఉంది' అని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రస్తుతం ఎపిక్ ఎర్త్‌క్వేక్ అంచనా వేసిన రామగుండం కూడా గోదావరి పరివాహక ప్రాంతంలోనే ఉండటం గమనార్హం.ద

## తెలంగాణ పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టండి.. మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపు

మొదటి పేజి తరువాయి

పీపీపీ విధానం ద్వారా పర్యాటకాభివృద్ధి చేయాలని భావిస్తున్నామని జూపల్లి కృష్ణారావు తెలిపారు. పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు వచ్చే పెట్టుబడిదారులకు పెద్ద ఎత్తున మెరుగైన రాయితీలు, ప్రోత్సాహకాలను కల్పించి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని భరోసా నిచ్చారు. జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులకు తొలి గమ్యస్థానంగా తెలంగాణను నిలబెట్టేందుకు అవ సం ˇమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. పర్యాటకులను ఆకర్షించేలా రాష్ట్రంలో టెంపుల్, అడ్వెంచర్, ఎకో, హెరిటేజ్, మెడికల్, వెల్ నెస్ టూరిజాన్ని అభివృద్ధి చేసేలా నూతన పర్యాటక విధా నాన్ని రూపొందించామని వివరించారు. రాష్ట్రంలో 2030 నాటికి రూ. 15 వేల కోట్ల పెట్టుబడుల సమీ కరణ, 3 లక్షల ఉద్యోగాల కల్పన, రెట్టింపు వృద్ధి, జాతీయ, అంతర్జాతీయ పర్యాటకుల సంఖ్య ఆధా రంగా తెలం గాణను దేశంలో మొదటి ఐదు రాష్ట్రాల్లో ఒకటిగా నిలపాలనే ఆశయంతో పని చేస్తున్నామని పేర్కొన్నారు .

## కంచ గచ్చిబౌలి భూములు హెచ్‌సీయూవే.. సీసీఎల్ఏకు 2012లోనే కలెక్టర్ లేఖ: హరీశ్‌రావు

హైదరాబాద్: కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని పరిశీలించేందుకు పర్యావరణ, అటవీ శాఖల కేంద్ర సాధికారిక కమిటీ హెచ్‌సీయూను సందర్శించింది. క్షేత్రస్థాయిలో పరిశీలన చేసింది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలోని బృందం కమిటీతో భేటీ అయింది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో డాక్యుమెంట్లు, విజువల్స్‌తో కూడిన నివేదికను భారాస బృందం.. కమిటీకి అందించింది. అనంతరం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. "వాల్టా చట్టం ప్రకారం చెట్లు కొట్టాలంటే ముందస్తు అనుమతి తీసుకోవాలి. ఇందుకోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. అటవీశాఖ అనుమతి ఇచ్చాకే చెట్లను నరకాలి. ఒక్కో చెట్టుకు రూ.400 డిపాజిట్ చేశాకే కొట్టాల్సి ఉంటుంది. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో ఆందోళన చేసినా అటవీ శాఖ పట్టించుకోలేదు. అటవీ శాఖ స్పందించకపోవడంతోనే చెట్లు నరికేశారు, జంతువులు చనిపోయాయి. ఈ విషయంలో సుప్రీంకోర్టు తీర్పులు, మార్గదర్శకాలు, నిబంధనలు స్పష్టంగా ఉన్నప్పటికీ.. వాటిని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. 2011లో కంచ గచ్చిబౌలి భూముల్లో జీహెచ్ఎంసీ లక్ష మొక్కలను నాటింది. ఆ భూముల్లో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ నాటిన మొక్కలు కూడా ఉన్నాయి. అరుదైన పక్షులు, జంతువులు, చెట్లు కంచ గచ్చిబౌలి భూముల్లో ఉన్నాయి. వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అలా కాకుండా రాష్ట్ర ప్రభుత్వమే వాటిని భక్షిస్తోంది. కంచ గచ్చిబౌలి భూములను తాకట్టు పెట్టి గతేడాది నవంబర్ 22న రూ.10వేల కోట్లు రుణం తెచ్చారు. రుణం ఇప్పించిన మధ్యవర్తికి రూ.170 కోట్లు లంచం ఇచ్చారు. మధ్యవర్తికి ఇచ్చిన డబ్బు విషయాన్ని సాక్షాత్తూ అసెంబ్లీలోనే చెప్పారు. ఫార్మాసిటీ కోసం 14వేల ఎకరాలు సేకరించారు కదా.. దానిని అభివృద్ధి చేయండి. అక్కడ ఎలాంటి చెట్లు, వన్యప్రాణులు లేవు. కంచ గచ్చిబౌలి భూములు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ)కి చెందినవే. ఈ భూములు హెచ్‌సీయూకి చెందినవే అని సీసీఎల్ఏకు 2012లోనే అప్పటి కలెక్టర్ లేఖ రాశారు" అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# ఒక్కో సీఎంకి ఒక్కో బ్రాండ్... నా బ్రాండ్ 'యంగ్ ఇండియా ' - సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి



అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది తమ ప్రభుత్వ బ్రాండ్ అని చెప్పుకొచ్చారు.

సీఎం రేవంత్ రెడ్డి : యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రతీ పోలీస్ సిబ్బందికి అత్యంత ముఖ్యమైనదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. గురువారం రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని గుర్తు చేశారు. అందుకు అనుగుణంగానే ఏర్పాటు చేసి ప్రారంభించామని చెప్పారు. ఆనాడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీల పునాదులు పడ్డాయని సీఎం రేవంత్ గుర్తు చేశారు. "నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరింది. దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు అయ్యారు.. కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండిపోయారు. ఆ కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పాయి" అని తెలిపారు.

నా బ్రాండ్ యంగ్ ఇండియా - సీఎం రేవంత్

"ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని చెప్పుకుంటున్నారు. రూ.2 కిలో బియ్యంతో ఎన్టీఆర్ ప్రతీ పేదవాడి మనసులో స్థానంసంపాదించుకున్నారు. హైదరాబాద్ లో ఐటీని అభివృద్ధి చేసి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారు. రైతు బాంధవుడిగా ప్రజలు వైఎస్ ను గుర్తుంచుకుంటారు. అలాగే ఇవాళ నేను క్రియేట్ చేసిన నా బ్రాండ్ "యంగ్ ఇండియా". మహాత్ముడి స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్ ను తెలంగాణలో క్రియేట్ చేసుకున్నాం. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉంది. అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది మా బ్రాండ్" అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఆనంద్ మహేంద్రను యూనివర్సిటీకి చైర్ పర్సన్ గా నియమించుకున్నామని చెప్పారు. ఇవాళ యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉందని తెలిపారు. దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని స్పష్టం చేశారు.

సైనిక్ స్కూల్ కు ధీటుగా..

"వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీని ఏర్పాటు చేసుకోబోతున్నాం. ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుతోంది. ఒకటో తరగతి నుంచి ఉన్న ప్రభుత్వ స్కూల్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చి%ా% ప్రీ-స్కూల్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సైనిక్ స్కూల్ కు ధీటుగా పోలీస్ స్కూల్ ను తీర్చి దిద్దాలి" అని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పోలీస్ స్కూల్ ను ఆదర్శంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. "సామాజిక బాధ్యతగా ప్రైవేటు కంపెనీలు పోలీస్ స్కూల్ కు ఆర్థిక సాయం అందించాలి. పోలీస్ స్కూల్ కోసం రూ. 100 కోట్ల కార్పస్ ఫండ్ క్రియేట్ చేసుకోవాలి. ఇందుకు అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది" అని పేర్కొన్నారు.

: రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను

# సద్వినియోగం చేసుకోవాలి

## ప్యాక్స్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి



వర్గల్ మండల రిపోర్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) ఏప్రిల్ 10: వర్గల్ తో పాటు ఆయా గ్రామాలలో ప్యాక్స్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, సీఈవో జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవసరమైన ప్రతిచోట ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ నిబంధనల మేరకు రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. గ్రేడ్ వన్ ధాన్యానికి రూ 2320, సాధారణ రకానికి రూ 2300 మద్దతు ధర దక్కనున్నట్లు తెలిపారు. అలాగే సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు రూ 500 బోనస్ ప్రకటించినట్లు గుర్తు చేశారు. కాగా తునికి ఖల్సా, అంబర్ పేట, వేలూరు, నాచారం, మజీద్ పల్లి, నెంటూరు, మైలారం, పాములపర్తి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగా, ఈ అవకాశాన్ని అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. రైతులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని, దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని తెలిపారు.

# చలో బస్తీ బాట
# బీజేపీ పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి



ఉమ్మడి జిల్లా బ్యూరో చీఫ్ (శుభోదయం న్యూస్) ఏప్రిల్ 10 : బిజేపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి బూత్ అధ్యక్షులు ఎర్రోజు శ్రీనివాస్ కునిరాజుల అరవింద్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు బస్తి బాట పట్టారు. పట్టణంలోని హనుమాన్ దేవాలయమును సందర్శించి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా దేవాలయ ప్రాంగణంలో శుభ్రం చేసిన అనంతరం హనుమాన్ మాల వేసుకున్న స్వాములకు



అల్పహారం చేసేందు పండ్లును స్వాములకు ఇవ్వడం జరిగింది. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి అంగన్వాడి బృందాన్ని, పిల్లలకి కొన్ని విషయాలు తెలియజేశారు,రేషన్ షాపుల వద్దకు వచ్చినటువంటి ప్రజలకు మోడీ ప్రభుత్వం గురించి రేషన్ లో రాష్ట్రస్థాయి దేశస్థాయి గురించి కొత్త విషయాలను దార కళ్యాణి తెలియపరిచారు. ఈ బస్తీ చలో అభియాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి అధికార ప్రతినిధి చిలుమల శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అట్టడుగు వర్గాల పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. బిజెపి పార్టీ ఆవిర్భవించి 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు, శ్రావణ్ పట్టణ ఉపాధ్యక్షులు ఉప్పులేటి స్రవంతి, పట్టణ కార్యదర్శి సల్లం సుమలత, అరుణ్ తోటపల్లి, ఓం సాయి గౌస్ షేక్ బాబా, కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం పాదయాత్ర చేస్తున్న....
## వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ




పరకాల నియోజకవర్గం, (శుభోదయం న్యూస్) : వర్ధన్నపేట నియోజకవర్గం ఖిలా వరంగల్ మండలం తిమ్మాపురం గ్రామంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర లో పాల్గొన్న వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ..భారత రాజ్యాంగాన్ని మార్చడానికి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి చేస్తున్న కుట్రల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకోవడం జరిగిందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి రాజ్యాంగ విలువలను కాపాడుకోవడానికి ప్రజాస్వామ్య పరిరక్షణకై ప్రజల్లో అవగాహన కల్పించడానికి మరియు దేశంలోని బిజెపి వంటి విచ్ఛిన్నకర శక్తులు భారత రాజ్యాంగాన్ని మార్చడానికి చేస్తున్న కుట్రలను ప్రజల్లోకి తీసుకుపోవడానికి జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకోవడం జరిగింది. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఏడాది కాలం పాటు రిలే పాదయాత్రలు చేయడం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో ఖిలా వరంగల్ మండల అధ్యక్షులు వడ్డేపల్లి ప్రకాష్, కార్పొరేటర్ అరుణ విక్టర్,డివిజన్ అధ్యక్షులు చింత ప్రకాష్, మాజీ ఎంపిటిసి చంద్రమౌళి, జిల్లా మైనార్టీ నాయకులు జాఫర్ బాబా, జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క కొమురెల్లి యాదవ్, మాజీ డివిజన్ అధ్యక్షులు రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోగి రెడ్డి, శివకుమార్, యాదల సమ్మయ్య, మాచర్ల రమేష్, వడ్డేపల్లి కరుణాకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చెవ్వ శివ రామకృష్ణ, యూత్ నాయకులు వడ్డేపల్లి నవనీత్, సింగారపు బాబ్జి, పసునూరి అనిల్, సుధీర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం శివ జన్మదిన వేడుకల్లో
# మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ



పరకాల నియోజకవర్గం, (శుభోదయం న్యూస్): పరకాల మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి గడ్డం శివ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ..15 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ,కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేస్తూన్న తీరును గుర్తించి, పరకాల నియోజకవర్గ ఇంచార్జి ప్రపోజల్ మేరకు టీపీసీసీ అధిష్టానం ఆదేశాల మేరకు గత 3 సంవత్సరాల నుండి టీపీసీసీ పరకాల మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా చురుకుగా ఉంటూ, ప్రతిపక్ష ఎత్తిగడులను ఎండగడుతూ ఏమి ఆశించకుండా పార్టీకిసేవలు




చేస్తున్నా గడ్డం శివకుమార్ గారి జన్మదినం సందర్భంగా పరకాల పట్టణ బస్టాండ్ కూడలి వద్ద రాజధాని సెంటర్లో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ సోదా రామకృష్ణ కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానం చెయ్యడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్స్ ఏకు రాజు,మార్క రఘుపతి గౌడ్,బండి సదానందం గౌడ్,చందుపట్ల రాఘవ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, ఉపాధ్యక్షులు ఒంటెరు శ్రవణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ లు పొరండ్ల వేణు,మంద నాగరాజు,ఓబీసీ చైర్మన్ ఆలేటి రాజు,మీడియా ఇంచార్జి ధార్న వేణు,బొచ్చు జెమిని,దొమ్మాటి డాక్టర్ బాబురావు,మంద శ్యామ్,గూడెల్లి సదన్, సాధిక్,కిషోర్,చెరుపెల్లి మొగిలి,రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పేదోడి ఇంట్లో సన్న బియ్యం
## బువ్వ తిన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



పరకాల నియోజకవర్గం, (శుభోదయం న్యూస్ ): పేద, ధనిక అనే తేడా లేకుండా ఉండాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల మండలం పోచారం గ్రామంలో కోడెపాక సంపత్ రాణి ల లబ్ధిదారుని ఇంట్లో అధికారులు మరియు ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....గతంలో రేషన్ దుకాణాల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేస్తుండగా



వాటిని చాలామంది లబ్ధిదారులు తినేందుకు విముఖత చూపుతూ ఇతరులకు విక్రయించేవారని, తినేందుకు సన్నబియ్యం మార్కెట్లో కొనుక్కుని తిరేవారన్నారు. ప్రభుత్వంపై భారం పడుతున్నా పేద సామాన్య ప్రజలు కడుపునిండా తినేందుకు సన్నబియ్యం పంపిణీ చేస్తోందన్నారురాష్ట్రంలోని ప్రజలు సన్నబియ్యం తీసుకుని సంతోషంగా ఉన్నారని ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారన్నారు.సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి పేద కుటుంబం నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పేద బడుగు బలహీన వర్గాలకు ఆర్థిక భారాన్ని తగ్గించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా,పోషక ఆహారాన్ని సమృద్ధిగా అందుకునేలా పథకం రూపొందించబడిందన్నారు. సన్న బియ్యం పంపిణీ వ్యవస్థలో ఇలాంటి అక్రమలను సహించేది లేదన్నారు.

## రథోత్సవము,నాగవెల్లి కార్యక్రమములకు ఆహ్వానము
## శ్రీ కోదండ రామాలయము బెల్లంపల్లి




ఉమ్మడి జిల్లా బ్యూరో చీఫ్ (శుభోదయం న్యూస్) ఏప్రిల్ 10: శ్రీ సీతారామచంద్ర స్వామియొక్క రథోత్సవము 11-04-2025 శుక్రవారం రోజున సాయంకాలము 6:00 గంటలకు ఈ కోదండ రామాలయం నుండి సుభాష్ నగర్ శ్రీ వేంకేశ్వరస్వామి దేవాలయము వరకు రథోత్సవం జరుగును,అలాగే శనివారము 12-04-2025 శుక్రవారం రోజున సాయంకాలము 6:30 గంటలకు పుష్పయాగము,నాగవెల్లి (నాగబలి):కావున భక్తులందరూ సకాలంలో రావాల్సిందిగా,ఆలయ అర్చకులు,కమిటీ సభ్యులు దేవాదాయ ధర్మదాయ శాఖ కోరుచున్నాము.

# అన్నదాతలు దళారీ వ్యవస్థను నమ్మొద్దు
# పిఎసిఎస్ డైరెక్టర్ పద్మా రడ్డి

వర్గల్ మండల రిపోర్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) ఏప్రిల్ 10: గురువారం వర్గల్ మండలంలోని మైలారం గ్రామంలో పిఏసిస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణ రెడ్డి డైరెక్టర్ పద్మారెడ్డి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలుకేంద్రన్ని 'ప్రారంభించడం జరిగింది పద్మారెడ్డి మాట్లాడుతూ అన్నదాతలు దళారులతో మోసపోవద్దని కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ప్రభుత్వం నిర్ణయించిన మొదటి రకం 2320, రెండవ రకం 2300 గిట్టుబాటు దరకు కొనుగోలు సెంటర్లో అమ్ముకోవాలని రైతులకు సూచించారు తాజా మాజీ ఎంపీటీసీ సజనిత భిక్షపతిరెడ్డి మాట్లాడుతూ దళారుల చేత మోసపోవద్దని మంచి గిట్టుబాటు ధరకే అమ్ముకోవచ్చని అన్నారు తాజా మాజీ సర్పంచ్ మంజులకృష్ణ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంద్దులు కలగకుండా అధికారులు చూసుకోవాలని కోరారు. ప్రతిగింజ పూర్తయ్యేవరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు గోనె సంచులు డిసియంలు లారీలు అందుబాటులో ఉంచాలని వీటి కొరత రాకుండా అధికారులు చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుమార్ గౌడ్ ప్రభాకర్ కనకయ్య వెంకట్ యాదగిరి శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

## "3డి ప్రింటింగ్ మరియు దాని అప్లికేషన్స్"
# మీద అతిథి ఉపన్యాసం




హైదరాబాద్, శుభోదయం న్యూస్: ఎమ్ సి ఎ విభాగం, చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ "3డి ప్రింటింగ్ మరియు దాని అప్లికేషన్స్" అనే అంశంపై ఒక అతిథి ఉపన్యాసాన్ని నిర్వహించింది, ఇది అత్యాధునిక తయారీ సాంకేతికతలు మరియు వాటి వాస్తవ-ప్రపంచ ప్రభావాలపై విద్యార్థుల అవగాహనను పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సెషన్‌ను సీబీఐటీలోని మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.వి.ఎస్.రావు ప్రసంగించారు. డా. రావు సంకలిత తయారీ యొక్క ప్రాథమిక అంశాలు, పరిశ్రమలలో దాని వైవిధ్యమైన అప్లికేషన్లు మరియు ఉత్పత్తి రూపకల్పన, నమూనా మరియు ఉత్పత్తిలో ఆవిష్కరణలపై దాని పెరుగుతున్న ప్రభావంపై వివరించారు. విభాగాధిపతి డాక్టర్. బి. ఇందిర విలువైన సమయాన్ని వెచ్చించి జ్ఞానయుక్తమైన ఉపన్యాసాన్ని అందించినందుకు డాక్టర్ రావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉపన్యాసాన్ని ఎంసిఎ డిపార్ట్‌మెంట్ నుండి డాక్టర్ జి. ఎన్.ఆర్. ప్రసాద్ మరియు శ్రీ పి. రాంబాబు సమన్వయం చేసారు. ఈ ఈవెంట్ విద్యార్థులు మరియు అధ్యాపకుల నుండి ఉత్సాహభరితమైన ప్రతిస్పందనను అందుకుంది, ఇది ఇంటర్ డిసిప్లినరీ లెర్నింగ్ మరియు పరిశ్రమకు సంబంధించిన జ్ఞానాన్ని పంచుకోవడంపై కళాశాల యొక్క నిరంతర దృష్టిని ప్రతిబింబిస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు తెలిపారు.

## క్షేత్ర పర్యటనలో పొలిటికల్ సైన్స్ విద్యార్థులు
## ఫీల్డ్ ట్రిప్ నిర్వహించిన కూనురాజుల సమ్మక్క
### హర్షం వ్యక్తం చేసిన ఎమ్మార్వో జోష్న




ఉమ్మడి జిల్లా బ్యూరో చీఫ్ (శుభోదయం న్యూస్) ఏప్రిల్ 10: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న పొలిటికల్ సైన్స్ విద్యార్థులకు కళాశాల పొలిటికల్ సైన్స్ అధ్యాపకురాలు సమ్మక్క బెల్లంపల్లి ఎమ్మార్వో కార్యాలయంలో ఫీల్డ్ ట్రిప్ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఎమ్మార్వో గారిని పౌరుల యొక్క హక్కులు విధుల కొరకు, చట్టాలు ఎన్నికల నిర్వహణ కొరకు వివిధ సందేహాలను ఎమ్మార్వో



నీ అడిగి సమాధానాలు తెలుసుకున్న విద్యార్థులు ఈ యొక్క ఫీల్డ్ ట్రిప్ నిర్వహించడం వల్ల తమ యొక్క జ్ఞానాన్ని ఆచరణలో ఎక్కువ అవగాహన చేసుకోవడం జరిగిందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల పొలిటికల్ సైన్స్ అధ్యాపకురాలు కూనురాజుల సమ్మక్క అల్లం తిరుపతి విద్యార్థిని విద్యార్థులు ఎమ్మార్వో జోష్న , డిప్యూటీ తాసిల్దార్ కల్పన రెవెన్యూ నాయబ్ తాసిల్దార్ అధికారులు ఎన్నికల అధికారులు పాల్గొన్నారు అని కళాశాల ప్రిన్సిపల్ కాంపల్లి శంకర్ తెలిపారు.

## గోకారం గ్రామంలో బిజెపి గావ్ చలో కార్యక్రమం ప్రారంభం
## -ముఖ్య అతిథులుగా ఊట్కూర్ అశోక్ గౌడ్, ఎలె చంద్రశేఖర్




వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా గురువారం గోకారం గ్రామంలో బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో గావ్ చేలో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్,రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్ హాజరై గ్రామంలో ర్యాలీగా బయల్దేరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, తదుపరి అంగన్వాడి కేంద్రం, పాఠశాల సందర్శన, బ్యాంకు అధికారులతో మాట్లాడి ప్రభుత్వ పథకాలను ప్రజలకు త్వరగా మంజూరు చేయాలని అన్నారు.ఆ తరువాత గ్రామంలోని కార్యకర్తలతో బూత్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించి పార్టీ యొక్క కార్యక్రమాలను, కేంద్ర ప్రభుత్వ యొక్క పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని, అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో ఎక్కువ సంఖ్యలో స్థానాలు గెలవాలని కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుని ఆదేశానుసారం అందరం కష్టపడి పని చేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి, కార్యక్రమం కన్వీనర్,కో కన్వీనర్లు దంతూరి సత్తయ్య, కందుల తానేష్, జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, బచ్చు శ్రీనివాస్, మంద నరసింహా , మండల నాయకులు లోడే లింగస్వామి, మారోజు అనిల్, వెంకటేశం, నాగరాజు, రామచంద్రం, రాధా రఘా మల్లేష్, బై రు మల్లేష్, పబ్బురమేష్, శ్రీశైలం, కృష్ణ, స్వామి, వెంకటేశం, శ్రీనివాస్, నరేష్, మహిళా కార్యకర్తలు, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి 2 లో పోషణ పక్వాడ కార్యక్రమం




వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):గర్భిణిలకు మొదటి వెయ్యి రోజులు ఎంతో ముఖ్యమని ఐసిడిఎస్ వలిగొండ సెక్టర్ సూపర్వైజర్ గోద ధనమ్మ అన్నారు. పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా వలిగొండ మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం-2లోఅంగన్వాడీ టీచర్ గునుగుంట్ల బాల విజయ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. స్త్రీ తాను గర్భిణీ అని తెలిసినప్పటి నుంచి పుట్టిన బిడ్డ రెండేళ్ల వయస్సు వచ్చే సమయాన్ని మొదటి 1000 రోజులు అంటారన్నారు. ఈ సమయంలో గర్భిణిలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రతపై వివరించారు. బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని, ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.పోషణ పంచ సూత్రాలు హ్యాండ్ వాష్, శానిటేషన్, డయేరియా, రక్తహీనత వెయ్యి రోజులు యోగ యొక్క ప్రాముఖ్యత కౌమారదశ,ఆయుష్ పద్ధతుల ద్వారా ఆరోగ్యకరమైన జీవితం, రక్తహీనత పెరుగుదల, పర్యవేక్షణ పరిసరాల పరిశుభ్రత, తక్కువ ధరలు ఎక్కువ పోషక విలువలు ఉండే రాగులు, సజ్జలు, సాధులు, కొర్రలు, జొన్నలు, కరివేపాకు, చిరుధాన్యాల పైన అవగాహన కల్పించారు. రోజు ఆహారంలో వీటిని తీసుకోవాలని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా షహీన్, తల్లులు, బాలింతలు,పిల్లలు పాల్గొన్నారు.

## బీజేపీ జెండా ఆవిష్కరించి నస్పూర్ పట్టణ ఆర్కే-6 ఏరియాలో బస్తీ ఛలో- గావ్ ఛలో




ఉమ్మడి జిల్లా బ్యూరో చీఫ్ (శుభోదయం న్యూస్) ఏప్రిల్ 10: బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నస్పూర్ పట్టణ అధ్యక్షులు సత్రం రమేష్ ఆధ్వర్యంలో కటిక దుకాణ్లు, ఆర్కే-6 ఏరియాలో బస్తీ ఛలో- గావ్ ఛలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రఘునాథ్ వెరబెల్లి, ఆకుల అశోక్ వర్ధన్, పిట్టల రవి పాల్గొని ముందుగా 282 బూతులో బీజేపీ జెండా ఆవిష్కరించి అనంతరం స్థానిక ప్రజలను కలిసి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. నరేంద్ర మోడీ ఉచితంగా ఇచ్చే రేషన్ బియ్యం ను లబ్ధిదారుల సందర్శించడం జరిగింది. స్థానిక ప్రాథమిక పాఠశాల సందర్శించి అక్కడ వసతులు ఉన్నాయా లేదో తెలుసుకొని విద్యార్థులకు



మంచి భోజనము పెడుతున్నార లేదో విద్యార్థులు తెలుసుకోవడం జరిగింది. ప్రజలు సింగరేణి క్వార్టర్లు శిథిలావస్థలో ఉన్నాయని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొటున్నామని తమ దృష్టికి తీసుకురావడంతో ఈ విషయం పై శ్రీరాంపూర్ సింగరేణి జీఎం కలిసి క్వార్టర్లకు వెంటనే మరమ్మతులు చేయించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికుల కోసం నూతన క్వార్టర్లు నిర్మించాలని మరియు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రిటైర్డ్ కార్మికులకు రెండు గుంటల భూమి అందించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నస్పూర్ పట్టణ సీనియర్, రాష్ట్ర, జిల్లా, పట్టణ ప్రధాన కార్యదర్శిలు , వివిధ మోర్చా నాయకులు, బిజెపి అభిమానులు మరియు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తుమ్మిడిహెట్టి వద్దనే ప్రాణహిత ప్రాజెక్టు నిర్మించాలి సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్ (శుభోదయం న్యూస్) ఏప్రిల్ 10 : కొమరం భీం (ఆసిఫాబాద్ జిల్లా) నగరంలోని జలసౌధ భవనంలో రాష్ట్ర సాగునీరు, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్సీ కోదండరాం, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, తెలంగాణ జలసాధన సమితి అధ్యక్షులు నైనాల గోవర్ధన్.ఈ సందర్భంగా తుమ్మిడిహెట్టి వద్దనే ప్రాణహిత ప్రాజెక్టు నిర్మించాలని, తద్వారా తూర్పు ఆదిలాబాద్ జిల్లాలోని 5 నియోజకవర్గాలకు సాగునీరు అందుతుందని, అలాగే మిగతా జిల్లాలతో పాటు హైదరాబాద్ నగరానికి నీరు సరఫరా చేయడం సాధ్యమవుతుందని తెలిపారు.సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి త్వరలోనే ఆ ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు అని తెలియజేశారు.ఈ సమావేశంలో మంచిర్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ కేవీ ప్రతాప్ కూడా పాల్గొన్నారు.

## బీర్కూర్ మండల వ్యాప్తంగా అకాల వర్షానికి తడిసిన ధాన్యం



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో గురువారం రోజున ఒకేసారి మబ్బులు కమ్ముకుని సుమారు గంట పాటు కురిసిన వర్షం.బీర్కూర్ మండలంలో గురువారం ఒక్కసారిగా వచ్చిన భారీ వర్షంతో రైతన్నలు ఆగమాగమాయ్యారు ఉదయం నుంచి ఎండగా ఉండడంతో ధాన్యం లో తేమశాతాన్ని తగ్గించేందుకు రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద పంట పొలాల వద్ద రోడ్డు పైన ధాన్యాన్ని ఆరబెట్టారు. మధ్యాహ్నం ఒక్కసారిగా భారీవర్షం రావడంతో బీర్కూర్, కిష్టాపూర్,చించోలి,దామరంచ,రైతు నగర్ గ్రామాల్లో ఆరబెట్టిన ధాన్యం మొత్తం తడిసింది. ధాన్యం పైన టార్పాలిన్ కవర్లు కాప్యారు కొందరు రైతులకు టర్పాలిన్లు లేకపోవడంతో అలాగే వదిలేశారు. ధాన్యం కుప్పలపై కప్పిన టర్పాలిన్ కవర్లు సైతం ఆపలేకపోయాయి. దీంతో ధాన్యం తడిసి ముద్దయింది. ఇలాంటి ఘటనలతో ఆయా గ్రామాల్లో రైతుల పరిస్థితి దైనస్థితిలో ఉంది తేమశాతం తగ్గి కాంటా కు సిద్ధమైనటువంటి ధాన్యం కూడా తడవటంతో పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ దండు కదం తొక్కాలి, ఓరుగల్లు దద్దరిల్లాలి

### రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్




రామగుండం మండలం రిపోర్టర్ - తిరుపతి, (శుభోదయం న్యూస్): గులాబీ దండు కదం తొక్కాలి.ఓరుగల్లు దద్దరిల్లాలి.కాంగ్రెసోళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తాలి. 25 వసంతాల గులాబీ జాతరను విజయవంతం చేయాలని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు




కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు.వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ సందర్భంగా బుధవారం రాత్రి గోదావరిఖని పట్టణంలోని లక్ష్మి ఫంక్షన్ హాల్లో రామగుండంనియోజకవర్గం పార్టీ ముఖ్యనేతలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఎన్నోఅవమానాలు మరెన్నో అవహేళనలు అన్నిటినీ అధిగమించి తొలి సిఎం కేసీఆర్ గారి నాయకత్వం లో స్వరాష్ట్రాన్ని సాధించి 4 కోట్ల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసి సగర్వంగా నిలిపింది గులాబీ జెండా అన్నారు. బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ స్థాపించి, ప్రజలను కదిలించి ఉద్యమం చేయకుంటే తెలంగాణ వచ్చేది కాదన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చెప్పిన అబద్ధాలను నమ్మి ప్రజలు అధికారం ఇచ్చారని, కానీ వచ్చిన అవకాశాన్ని ఆ పార్టీ నాయకులు సద్వినియోగం చేసుకోక ఆగమాగం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను కంటికి రెప్పలా కాపాడిందని, అధికారం కోల్పోయినా ప్రజల వెంటనే ఉంటోందని, తమకు ఓట్లు వేయలేదని ప్రజ లను ఏనాడు పట్టించుకోకుండా ఉండలేదన్నారు. కే సీ ఆర్, బీఆర్ఎస్ ఒక్కటే ఈ రాష్ట్ర ప్రజలకు రక్షణగా ఉంటుందని స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితి 25 వ సంవత్సరంలో అడుగెడుతున్న సందర్భంగా రజతోత్సవ వేడుకల్లో భారీ బహిరంగ సభకి రామగుండం నియోజకవర్గం లో ఉన్నటువంటి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరు కూడా వేలాదిగా తరలి వెళ్లాలి.రేవంత్ రెడ్డి పాలన ఫెయిల్ అయిందని హైడ్రా పేరుతొ పేద ప్రజల జీవితాలు నాశనం చేశారు.. భూముల అమ్మకాల పేరుతో మూగ జీవాల గోస పెడుతున్నారని మూగ జీవాలు గొస రేవంత్ రెడ్డిని తగులుతుందన్నారు.రుణమాఫీ చేస్తా అని సగం రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని స్థానిక కాంగ్రెస్ పార్టీని నిలదీస్తే నాపైన, మా పార్టీ నాయకుల పైన 12 కేసులు పెట్టించారన్నారు. ఎన్ని కేసులు పెట్టిన, ఎన్ని ఇబ్బందులు పెట్టిన ప్రజల కోసం పోరాడుతూనే ఉంటామన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కుంటుపడిపోయింది. పూర్తిగా గాడి తప్పింది. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా ప్రజలకు చేసిందేమీలేదు. పాలనపై ప్రజలు అయోమయ పరిస్థితిని ఎదుర్కొంటున్నరు. కాంగ్రెస్ చెప్పిన అబద్ధాలను నమ్మి తాము మోస పోయామని భావిస్తున్నరు. ప్రభుత్వంపై రోజురోజుకూ ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతున్నది. ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలనను కోరుకుంటున్నరు. ఈ నెల 27న మన ఇంటి పార్టీ పండుగకు స్వచ్ఛందంగా తరలుదాం విజయవంతం చేద్దామని ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి, నడిపెల్లి మురళీధర్ రావు, పెంట రాజేష్, జె.వి. రాజు, గోపు అయులయ్య, పాముకుంట్ల భాస్కర్, రమణారెడ్డి, కల్వచర్ల కృష్ణ వేణి, రాకం వేణు కుమ్మరి శ్రీనివాస్, జనగాన కవిత, సరోజినీ అచ్చే వేణు, నూతి తిరుపతి, చెలకలపల్లి శ్రీనివాస్, మేడి సదానందం, జక్కుల తిరుపతి, మేతుకు దేవరాజ్, ముద్దసాని సంధ్యా రెడ్డి, గుంపుల లక్ష్మి, సట్టు శ్రీనివాస్, బుర్ర వెంకన్న, రామరాజు, నీరటి శ్రీనివాస్, ఇరుగురాళ్ల శ్రావన్, కొడి రామకృష్ణ, చింటూ, ఆవునూరి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న చికెన్ సెంటర్ సల్మాన్



చౌటుప్పల్ ఏప్రిల్ 10 (శుభోదయం న్యూస్): నెలల తరబడి శుభ్రం చేయని శరీరం, అట్టలు కట్టిన తల,మురికి పట్టిన దుస్తులు,మాసిన గడ్డంతో మతి స్థిమితం లేని స్థితిలో చౌటుప్పల్ మున్సిపాలిటీలో రోడ్డుమీద ఒక హొటల్ పక్కన దీనంగా కూర్చున్న వ్యక్తిని చూసి చౌటుప్పల్ కి చెందిన చికెన్ సెంటర్ సల్మాన్ చలించిపోయాడు.. మానవత్వం తో స్పందించి వారికి ప్రేమతో సపర్యాలు చేశారు.. ప్రేమగా పలకరించి కుర్చీలో కూర్చోబెట్టి అతని చిరునామా కోసం నానా ప్రయత్నాలు చేశారు.. అతను మాట్లాడే భాష అర్థం కాకపోగా వారికి జుట్టు కత్తిరించి,గడ్డం గీసి, తన పిల్లలకు ఈ విధంగా నైతే స్నానం చేయిస్తాడో అదేవిధంగా చెమటతో తడిసి, మట్టితో మురికి పట్టిన మాసిన దుస్తులను తొలగించి సబ్బుతో శరీరమంతా రుద్ది షాంపూతో తల స్థానం చేయించి కొత్త బట్టలు తొడిగారు. అనంతరం వారికి కడుపునిండా ఆహారం అందించారు. పక్కన ఉన్న వ్యాపారస్తులు గాని రోడ్డు వెంట ప్రయాణించే ప్రయాణికులు గానీ ఎంతో మానవత్వంతో అందించిన ఈ సేవలను చూసినవారు సల్మాన్ ని మనసారా అభినందించారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలి



చౌటుప్పల్ ఏప్రిల్ 10 (శుభోదయం న్యూస్): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 11వ వార్డు పరిధిలో గురువారం రోజున భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం దరఖాస్తుల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అనేక హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత వాటిని తుంగలో తొక్కిందని పేద ప్రజలు ప్రభుత్వం ఇస్తానన్నటువంటి 4000 ఆసరా పింఛన్ ప్రతి మహిళకు నెలకు 2500 ఇస్తారని చెప్పి ఆశతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించారన్నారు. కానీ రేవంత్ రెడ్డి సర్కార్ హామీల అమలులో విఫలం అయిందని బిజెపి మునుగోడు కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేసేంతవరకు పోరాటం చేస్తామని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రమణగొని శంకర్ అన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ అన్ని రంగాల్లో విఫలమైందని బిజెపి మున్సిపల్



ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పనా యాదవ్, నాయకులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, కాసుల వెంకటేశం, కట్ట కృష్ణ , వనం ధనంజయ, గోషిక పురుషోత్తం, బడుగు కృష్ణ, తడక సురేఖ, గోషిక నీరజ, గోషిక భావనాఋషి గోషిక ధనుంజయ, చింతకింది సంపత్, గట్టు మొగిలయ్య, మారగోని గణేష్, పాశం భారత్, పాండాల కిరణ్, రాజపేట ప్రవీణ్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డును వెంటనే తరలించాలి : రఘునాథ్ వెరబెల్లి




ఉమ్మడి జిల్లా బ్యూరో చీఫ్ (శుభోదయం న్యూస్) : ఈరోజు బీజేపీ స్థాపన దివస్ సందర్భంగా మంచిర్యాల పట్టణం అండాలమ్మ కాలనీలో పట్టణ అధ్యక్షుడు అమిరిశెట్టి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన బస్తీ ఛలో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ సీనియర్ నాయకులు రఘునాథ్ వెరబెల్లి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు మాధవరపు వెంకట రమణ రావు పాల్గొన్నారు. ఇక్కడి ఉన్న డంపింగ్ యార్డు వలన ఎన్నో ఏండ్ల నుండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వం



పట్టటించుకోక పోవడంతో స్థానిక ప్రజలు, చిన్న పిల్లలు తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన 15 రోజుల్లో డంపింగ్ యార్డు తరలిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 15 నెలలు అయినా ఇప్పటికీ ఈ సమస్య పై ఎలాంటి స్పందన లేదు. ఈ డంపింగ్ యార్డు ను ఇక్కడి నుండి వెంటనే తరలించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు నాయకులు బస్తీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

### హనుమాన్ దేవాలయ ప్రారంభించిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్ (శుభోదయం న్యూస్) ఏప్రిల్ 10: జైనూర్ మండల కేంద్రంలో జైనూర్, సిర్పూర్ యు , లింగపుర్ మండలాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు మయ మాటలు చెప్పి ప్రభుత్వం ఏర్పాటు చేశారు అని అన్నారు , ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం ఇస్తానని మోసం చేశారు అని ఇలా 420 దొంగ హామీలను నెరవేర్చాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు,




కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరు అని అన్నారు , కేసీఆర్ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా,సుక్షంగా అభివృద్ధి పథంలో ఉన్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులతో కలిసి కానిస్టేబుల్
## శంకర్ జన్మదిన వేడుకలు నిర్వహించిన తిర్యాణి ఎస్సై శ్రీకాంత్



ఉమ్మడి జిల్లా బ్యూరో చీఫ్ (శుభోదయం న్యూస్): కొమురం భీమ్ (అసిఫాబాద్) జిల్లా తిర్యానిమండలంలో గత నాలుగు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ మండల ప్రజలకు సుపరిచితుడైన కానిస్టేబుల్ ధరావత్ శంకర్ జన్మదిన వేడుకలు మండలంలోని బుగ్గ రామన్న గూడెం కోలం గిరిజనులతో కలిసి తిర్యాణి ఎస్ఐ శ్రీకాంత్ ఘనంగా నిర్వహించారు. ఏర్పాటు చేసిన కేకును కట్ చేయించి శంకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గిరిజనుల మధ్య తన జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని శంకర్



తెలిపారు. మండల ప్రజలలో మంచి పేరు తెచ్చుకొని ప్రజలతో మమేకమై గత నాలుగు సంవత్సరాలుగా మండలంలో విధులు నిర్వహిస్తున్న శంకరకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గిరిజనులు పాల్గొన్నారు.

## ప్రజలకు అండగా
## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి




తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్): గురువారం నడి కూడా మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం నందు 36 మంది కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు 36 లక్షల 4176 వేల విలువ గల చెక్కులను మరియు 34 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా 10 లక్షల 99500 వేల విలువ గల చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్క నిరుపేదలకు ఇంటికి సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పార్టీలకు అతీతంగా సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్నామన్నారు అత్యంత ప్రాధాన్యత సంక్షేమ పథకాలకి ఇస్తుందని,ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుందని అన్నారు. నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ, 2 00 యూనిట్ల ఉచిత కరెంట్, 500రూ గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం పంపిణీ, తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.

## వీర హనుమాన్ శోభయాత్రను
## విజయవంతం చేయాలి : ఉప్పల లింగస్వామి



సంస్థాన్ నారాయణపురం ఏప్రిల్ 10 (శుభోదయం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జరిగే శ్రీ అన్నపూర్ణేశ్వరి నిర్వాహకులు శ్రీ శంకరనంద స్వామి ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ శనివారం రోజు జరగబోయే వీర హనుమాన్ శోభయాత్రను విజయవంతం చేయాలని అన్నారు ఉప్పల లింగుస్వామి మాట్లాడుతూ శనివారం తెల్లవారుజామున గం, 4-00లకు గ్రామంలో ప్రతి హనుమాన్ దేవాలయాలలో అభిషేకాలు, అలాగే సాయంత్రం, గం,4-00 లకు వీర హనుమాన్ శోభయాత్ర పురవీధుల గుండా తిరుగుతూ వీర హనుమాన్ శోభయాత్రను విజయవంతం చేయాలన్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వీర హనుమాన్ శోభయాత్రను యువజన సంఘాల నాయకులు గ్రామ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని వీర హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలన్నారు ఇట్టి కార్యక్రమంలో దూసరి వెంకటేష్,గునిగంటి రాజు, ఉప్పల వెంకటేష్, ఉప్పల నాగరాజు, విడెం సాయి కిషోర్ నేత, కొండ నవీన్, వీర హనుమాన్ భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.



## : పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి.
## వేల్పుల కుమారస్వామి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు.



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్) గోదావరిఖని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని మల్లు స్వరాజ్యం కాలనీలో ఖాళీ సిలిండర్ తో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. దీనికి పట్టణ కార్యదర్శి ఎ.మహేశ్వరి అధ్యక్షత వహించగా వేల్పుల కుమారస్వామి హాజరై మాట్లాడుతు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను అనేకసార్లు పెంచారని అన్నారు. ఇప్పటికే దేశంలోని ప్రజలు పెరిగిన ధరలతో సతమత మవుతుంటే వాటిని నియంత్రించాల్సిన కేంద్ర ప్రభుత్వం మరిన్ని ఆర్థిక బారాలు మోపుతుందని అన్నారు. మూలిగే నక్క మీద తాటిపండు పడ్డ చందంగా ఉందని అన్నారు. ప్రతి వస్తువు జి.ఎస్.టి.లో కలిపిన మోడీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ లను ఎందుకు కలుపలేదని అన్నారు. ఎందుకంటే చమురు కంపెనీల యజమానులు మోడీకి దోస్తులు కాబట్టే వీటిని జి.ఎస్.టి. పరిధిలోకి తీసుకు రాలేదని అన్నారు. ఒకవేళ అలా చేస్తే మోడీ దోస్తులకు లాభాలు రావని గ్రహించి వారికి లాభాలు వచ్చే విధంగా మోడీ వ్యవహరిస్తున్నారని అన్నారు. దేశంలో ఉన్న సంపదను పెట్టుబడి దారులకు, కార్పొరేట్ వ్యక్తులకు అప్పచెప్పడంతో పాటు దేశ ప్రజలపై ఆర్థిక బా మోపుతున్నారని అన్నారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని లేని పక్షంలో భవిష్యత్తులో మరిన్ని ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మేదరి సారయ్య, రాజమౌళి,సృజన,స్వప్న,సరిత,రజిత,సులోచన,ఓదెలు,సుగుణ, స్వరూప, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ కాలనీలో
## తాజ్ ఫ్యామిలీ రెస్టారెంట్ అండ్ ఫాస్ట్ ఫుడ్ లో ఆకస్మిక తనిఖీలు
### నాణ్యత పాటించనందుకు నగరపాలక సంస్థ ఎనిమిది వేల రూపాయల జరిమానా




రామగుండం మండలం రిపోర్టర్ - తిరుపతి, (శుభోదయం న్యూస్) నాణ్యతలేని వస్తువులతో ఆహార పదార్థాలు తయారు చేస్తున్న గోదావరి ఖని మార్కండేయ కాలనీ లోని తాజ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ఫాస్ట్ ఫుడ్ నిర్వాహకులకు రామగుండం నగర పాలక సంస్థ గురువారం ఎనిమిది వేల రూపాయల జరిమానా విధించింది.




అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ ఆదేశాల మేరకు హెల్త్ అసిస్టెంట్ కిరణ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ లతో కూడిన బృందం ఈ తనిఖీలు నిర్వహించి నిర్వాహకుల నుండి జరిమానా వసూలు చేశారు.

## : కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి పరామర్శ



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్): పరకాల కాన్స్టిట్యూషన్ సంగం మండలంలో కోట వెంకటాపురం హవేలీ గ్రామంలో మాజీ సర్పంచ్ అయిన విలాసాగరం వెంకటేశ్వర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడికి సోక్ వచ్చిందని తెలుసుకున్న ఇనగాల వెంకటరామిరెడ్డి వెంకటాపురం గ్రామానికి వచ్చి వారిని పరామర్శించి వారితో మాట్లాడి మీకు చాలా రెస్టు అవసరమని ధైర్యం చెప్పి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానన నీకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులో కార్పొరేట్ హాస్పిటల్ లో చూపిస్తానని ఆమీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చోల్లేటి మాధవ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు బిక్కిరెడ్డి సంధ్యారాణి పిచ్చి రెడ్డి , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు ఇన్నరెడ్డి , సొసైటీ డైరెక్టర్ బొమ్మగాని రవీందర్ గౌడ్ సంఘం అధ్యక్షుడు బండకింది నరేష్ గౌడ్ ఉపాధ్యక్షుడు జూలూరి రాజేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి తాళ్ళపెల్లి కార్తీక్ గౌడ్ , డైరెక్టర్ నవీన్ గౌడ్, డైరెక్టర్ తోలుపునూరు రాము గౌడ్ ,మాజీ గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి వేణు గౌడ్ సీనియర్ నాయకులు మంద చంద్రమౌళి గౌడ్, సీనియర్ నాయకుడు బండకింది సురేందర్ గౌడ్ సంగెం మండల యూత్ కాంగ్రెస్ నాయకులు తాళ్ల పెల్లి క్రాంతికుమార్ గౌడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు, న్యాల ఉమేష్ యాదవ్ యూత్ నాయకులు బొంగు నాగరాజు %ణతీ% సుదర్శన్ గ్రామ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులను మరియు ఇల్లు కోల్పోయి నిరాశ్రయులైన వారిని ఆదుకోవాలి
### బడే నాగజ్యోతి మాజీ జడ్పీ చైర్మన్,



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందించిన ములుగు మాజీ జడ్పీ చైర్మన్, గురువారం రోజున ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ ను కలిసి అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులను, మరియు ఇల్లు కోల్పోయిన నిరాశ్రయులైన వారిని ఆదుకోవాలని మాజీ జెడ్పీ చైర్మన్ నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ ములుగు జిల్లాలలో అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 50 వేల రూపాయల చొప్పున అందించాలని అన్నారు. ఇల్లు కోల్పోయిన వారికి ఐదు లక్షల రూపాయలు తక్షణ ఆర్థిక సాయం అందించాలని వారిని కోరారు, మంగపేట మండలంలోని నరసింహసాగర్, తిమ్మంపేట, రమణక్కపేట , చుట్టుపక్కల ప్రాంతాలలో మిర్చి, తోటలు భారీగా దెబ్బ తినడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారని అధికారులు పంట నష్టం అంచనా వేసి సాయం అందించాలని అన్నారు,కన్నాయిగూడెం మండలంలో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించాలని అన్నారు. అదేవిధంగా గోవిందరావుపేట మండలంలోని పస్రా, బుసాపూర్, దుంపిల్ల గూడెం, కోట గడ్డ, రాంనగర్, చుట్టుపక్కల ప్రాంతాలలో మామిడి తోటలు, వరి పొలాలు, భారీగా పంట నష్టం జరిగిందని, అదేవిధంగా ఇల్లు కోల్పోయి నిరాశ్రయులైన వారికి తక్షణ సాయం అందించాలని కలెక్టర్ని కోరారు.

## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం



రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో గురువారం మధ్యాహ్నం నగరమంతా చల్లని వాతావరణం ఏర్పడింది. హైదరాబాద్ : రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో గురువారం మధ్యాహ్నం నగరమంతా చల్లని వాతావరణం ఏర్పడింది. ఉక్కపోత నుంచి నగర ప్రజలకు ఉపశమనం కలిగింది. వారం రోజుల క్రితం వాన దంచికొట్టిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఉష్ణోగ్రతలు భారీగా నమోదు అయ్యాయి. మళ్లీ ఇవాళ కాస్త ఎండలు నెమ్మదించాయి.మియాపూర్, మదీనాగూడ, చందానగర్, లింగంపల్లి, కొండాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్, కూకట్‌పల్లి, మేడ్చల్, దుండిగల్, గండిమైసమ్మ, బహదూర్‌పల్లి, గగిల్లాపూర్‌తో పాటు పలు ప్రాంతాల్లో గురువారం మధ్యాహ్నం వాన దంచికొట్టింది. దీంతో ఆయా ప్రాంతాల్లో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. అధికారులు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు.

## పశుపతినాథ్ ఆలయాన్ని
## దర్శించుకున్న కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్.. నేపాల్‌లోని పశుపతినాథ్ ఆలయాన్ని సందర్శించారు. కుటుంబసభ్యులతో కలిసి ఆయన పశుపతినాథుడిని దర్శించుకున్నారు. బిమ్స్‌టెక్ దేశాలకు చెందిన వ్యవసాయ శాఖ మంత్రులు కాఠ్మాండులో సమావేశం అవుతున్న నేపథ్యంలో ఆయన అక్కడకు వెళ్లారు. పశుపతినాథ్ ఆలయాన్ని దర్శించుకున్న కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కాఠ్మాండు: కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్( నేపాల్‌లోని పశుపతినాథ్ ఆలయాన్ని సందర్శించారు. కుటుంబసభ్యులతో కలిసి ఆయన పశుపతినాథ్‌ను దర్శించుకున్నారు. బిమ్స్‌టెక్ దేశాలకు చెందిన వ్యవసాయ శాఖ మంత్రులు కాఠ్మాండులో సమావేశం అవుతున్నారు. ఆ సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లిన ఆయన పశుపతినాథుడి దర్శనం చేసుకున్నారు. తన సోషల్ మీడియా ఎక్స్ అకౌంట్లో పశుపతినాథ్ ఆలయ విజిట్‌కు చెందిన వీడియోను పోస్టు చేశాడు.

## చర్చలకు మా తలుపులు తెరిచే ఉంటాయి..
## బెదిరింపులు, బ్లాక్‌మెయిల్ వంటివి పనిచేయవు :

ట్రంప్‌కు చైనా కౌంటర్ అగ్రరాజ్యం అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతోంది. రెండు దేశాలూ పోటాపోటీగా ఒకరిపై ఒకరు సుంకాలు విధించుకుంటున్నాయి. అగ్రరాజ్యం అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతోంది. రెండు దేశాలూ పోటాపోటీగా ఒకరిపై ఒకరు సుంకాలు విధించుకుంటున్నాయి. డ్రాగన్‌పై అమెరికా భారీగా (125 శాతం) ప్రతీకార సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఇక సుంకాలపై అమెరికాతో చైనా ఒప్పందం కుదుర్చుకుంటుందని తాను భావిస్తున్నట్లు ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ విషయంపై చర్చించేందుకు జిన్‌పింగ్ నుంచి మాకు ఫోన్ కాల్ వస్తుందని భావిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు పేర్కొన్నారు.ట్రంప్ వ్యాఖ్యలపై చైనా తాజాగా స్పందించింది. ఈ మేరకు కౌంటర్ ఇచ్చింది. చర్చలకు తమ తలుపులు తెరిచే ఉంటాయని వెల్లడించింది. తాము ఘర్షణకు ప్రయత్నించబోమని, ఎలాంటి ఒత్తిడిని ఎదుర్కోవడానికైనా వెనుకాడబోమని స్పష్టం చేసింది. 'చైనా వైఖరి స్పష్టంగా, స్థిరంగా ఉంది. కవ్వింపు చర్యలకు భయపడం. అమెరికా మాట్లాడాలనుకుంటే.. మా తలుపులు తెరిచే ఉంటాయి. కానీ పరస్పర గౌరవం, సమానత్వం ఆధారంగా సంభాషణ జరగాలి. ఒత్తిడి, బెదిరింపులు, బ్లాక్‌మెయిల్ వంటివి పనిచేయవు' అని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రతినిధి హి యోంగ్కియాన్ అన్నారు.జిన్‌పింగ్ చాలా స్మార్ట్.. ట్రంప్చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్)పై అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ (%ణశీఅఖ్రీఎ ఎతీబఎజూ%) ప్రశంసల వర్షం కురిపించారు. జిన్‌పింగ్ చాలా స్మార్ట్ అంటూ పొగడ్తలతో ముంచెత్తారు. 'జిన్‌పింగ్ చాలా స్మార్ట్. తెలివైన వ్యక్తి. ఎప్పుడు ఏం చేయాలో అతనికి బాగా తెలుసు. దేశం అంటే ఆయనకు అమితమైన ప్రేమ. ఆ విషయం నాకు బాగా తెలుసు. సుంకాలపై వాళ్లు అమెరికాతో ఒప్పందం కుదుర్చుకుంటారని నేను అనుకుంటున్నా. త్వరలోనే దీనిపై చర్చించేందుకు జిన్‌పింగ్ నుంచి మాకు ఫోన్ కాల్ వస్తుందని భావిస్తున్నా. దానికి మేం సిద్ధంగా ఉన్నాం' అని ట్రంప్ పేర్కొన్నారు.చైనాపై 125 శాతానికి చేరిన ప్రతీకార సుంకాలు మరోవైపు అంతర్జాతీయ మార్కెట్‌లో ఆందోళనలు చెలరేగుతున్న నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రతీకార సుంకాలపై నిర్ణయాన్ని 90 రోజులపాటు వాయిదా వేశారు. చైనా మినహా అన్ని దేశాలకు ఈ నిర్ణయం వర్తిస్తుంది. చైనాపై మాత్రం వెంటనే పెంచిన సుంకాలు అమల్లోకి రాగా.. తాజా సవరింపులతో డ్రాగన్‌పై ప్రతీకార సుంకాలు గరిష్టంగా 125 శాతానికి చేరడం గమనార్హం. గత మార్చి వరకు చైనా వస్తువులపై అమెరికా 10 శాతం సుంకాన్ని విధించింది. ఇటీవల పెంచిన పన్నుతో ఇది 54 శాతానికి చేరుకున్నది. దీనిపై డ్రాగన్ దీటుగా స్పందించింది. ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34 శాతం అదనపు సుంకం విధించాలని నిర్ణయించింది దీనిపై ఆగ్రహించిన ట్రంప్ టారిఫ్‌ల విషయంలో వెనక్కి తగ్గాలంటూ డ్రాగన్‌కు వార్నింగ్ ఇచ్చారు. మరో 50 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో టారిఫ్‌లు 104 శాతానికి చేరాయి. అయినా చైనా వెనక్కి తగ్గలేదు. అమెరికాపై 84 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటించింది. ఇవి గురువారం నుంచి అమల్లోకి రానున్నాయి. ట్రంప్ హెచ్చరికలను చైనా పెడచెవిన పెట్టడంతో మళ్లీ అదనపు సుంకాల పోటు తప్పలేదు. చైనా నిర్ణయంతో ట్రంప్ బుధవారం మరో 21 శాతం బాదారు. దీంతో చైనాపై ప్రతీకార సుంకాలు 125 శాతానికి చేరింది. మొత్తానికి ఈ పరస్పర సుంకాలతో ఇరు దేశాల మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధం మరింత పెరిగినైట్టెంది.

## ఓయూ పరిధిలో
## డిగ్రీ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎ ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ, బీఎస్సీ ఆనర్స్, బీబీఏ, బీఎస్.డబ్ల్యూ. తదితర కోర్సుల రెండో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫీజును ఈనెల 30వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. రూ. 500 అపరాధ రుసుముతో వచ్చేనెల 7వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను జూన్ నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ లో చూసుకోవాలని సూచించారు.

ఐ టీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ పై.....

## యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన వైసీపీ నాయకులు



ఎర్రగొండపాలెం మండల్ రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): వైసీపీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి భార్య శ్రీమతి భారతి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాలతో యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ లో ఎస్సై చౌడయ్య ని కలిసి పిర్యాదు చేసిన వైసీపీ మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి, మండల వైసీపీ నాయకులు..

## చేబ్రోలు కిరణ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య ( శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి భారతి రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐ టి డి పి నేత చేబ్రోలు కిరణ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పెద్ద దోర్నాల పోలీస్ స్టేషన్లో గురువారం వైసీపీ శ్రేణులు ఫిర్యాదు చేశారు సభ్య సమాజం తలదించుకునే విధంగా భారతి రెడ్డి పై అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు భవిష్యత్తులో ఇలాంటివి పునరావృత్తం అవ్వకుండా ఉండాలంటే కిరణ్ పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో పెద్దదోర్నాల మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి : యార్లగడ్డ



గన్నవరం, నియోజకవర్గం- ఇంచార్జ్ సురేష్ (శుభోదయం న్యూస్): గన్నవరం నియోజకవర్గంలోని రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. విజయవాడ రూరల్ మండలం రామవరపాడు గ్రామంలోని సిండికేట్ బ్యాంక్ కాలనీలో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డు డ్రైనేజీలను గురువారం సాయంత్రం ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిండికేట్ బ్యాంక్ కాలనీ రామాలయం వీధి ఎన్టీఆర్ పార్కు రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించిన ఆయన ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సిండికేట్ బ్యాంక్ కాలనీ చివర ప్రాంతాల్లో వీధిలైట్లు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని ప్రజలు యార్లగడ్డకు విన్నవించగా వెంటనే స్పందించిన ఆయన తక్షణమే వీధిలైట్లు ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శి ని ఆదేశించారు. ఈ సందర్భంగా వెంకట్రావ్



మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులతో సమన్వయంతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు. గ్రామాల్లోని అద్వాన్న రహదారులను పునర్నిర్మిస్తున్నామని, డ్రైనేజీలు అభివృద్ధికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా రామరపాడు నిర్మాణూరు గ్రామాల్లో ఏలూరు కాలవ పై వంతెన నిర్మాణానికి ఇప్పటికే ప్రభుత్వాన్ని ప్రతిపాదనలు పంపించానని ఈ సమస్యపై రాష్ట్ర అసెంబ్లీలో ప్రస్తావించిన సంగతి యార్లగడ్డ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి పరిశీలకులు వడ్రాణం హరిబాబు, టిడిపి నాయకులు కొల్ల ఆనంద్ కుమార్, గ్రామ సర్పంచ్ నబిగానికొండ, పట్టపు చంటి, ఉపసర్పంచ్ నాగరాజు, బొమ్మసాని అరుణ, రవి తదితరులు పాల్గొన్నారు.

## డి వడ్డీపల్లి పంచాయితీలో సర్పంచ్ ఆధ్వర్యంలో రీ సర్వే గ్రామసభ




వెంకటగిరి నియోజకవర్గం ఇంచార్జ్ - వీసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా డక్కిలి మండలం డి వడ్డిపల్లి పంచాయతీలో కొత్తచెరువు భూముల రీ సర్వే ప్రాజెక్ట్ లో భాగంగా అవగాహన ర్యాలీ గ్రామ సభ కార్యక్రమం నిర్వహించారు తహసిల్దార్ యం. శ్రీనివాసులు. స్థానిక సర్పంచ్ వేపమాను చెంచమ్మ ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ రీ సర్వేతో రైతుల భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొంటామని తెలిపారు.రైతులు క్రయ విక్రయాలు జరిపిన వెంటనే రెవెన్యూ భూ రికార్డులో తమ భూ హక్కులను నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సెర్వేయర్లు, వీఆర్వో లు రెవిన్యూ సిబ్బంది గ్రామ సర్పంచ్ వేపమను చెంచమ్మ యువ నాయకులు వేపమను యువరాజు ఎక్స్ ఎంపీపీ వెలికంటి చెంచయ్య గ్రామ ప్రజలు ,మొదలగు వారు పాల్గొన్నారు.

## ఆధార్ క్యాంపు స్పెషల్ డ్రైవ్ సద్వినియోగం చేసుకోగలరు న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు




సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్): ఈరోజు మరియు రేపు పాత సింగరాయకొండ పంచాయితీ పరిధిలో అయ్యప్ప నగర్ సచివాలయ కార్యాలయం నందు ఆధార్ క్యాంపు స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడుతుంది.ఈ క్యాంపు నందు 0-6 సంవత్సరాల వయసుగల చిన్నారులకు నూతనంగా ఆధార్ కార్డు తీయడం మరియు బయోమెట్రిక్ అప్డేట్స్ చేయడం జరుగుతుంది.రానున్న విద్యా పాఠశాలలో ప్రవేశానికి ఆధార్ కార్డు తప్పనిసరి కనుక ఆధార్ కార్డు లేని చిన్నారులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోగలరని న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా తెలియజేశారు.

## అయిన ముక్కుల తిమ్మాపురం గ్రామాలలో వైభవంగా రథోత్సవం




దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల మండలం అయిన ముక్కుల తిమ్మాపురం గ్రామాలలో అంగరంగ వైభవంగా రథోత్సవం ఘనంగా గురువారం సాయంత్రం జరిగింది. శ్రీరామనవమి పండుగ సందర్భంగా సీతారాముల కు కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిపి. నాలుగో రోజు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఐదవ రోజు గురువారము అయిన ముక్కుల తిమ్మాపురం గ్రామాలలోని రథంపై సీతారాములు లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలను ఉ చి



స్వాములకు ఆలయ పూజారి కాకర్ల లక్ష్మీ ప్రసాద్ శర్మ రామయ్య స్వామి శర్మ లు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరము రథం ముందు కుంభం పోసి గుమ్మడికాయలు కొబ్బరికాయలు కొట్టి రథం మును గ్రామ ప్రజలు తాళ్ల మేళాలతో డప్పులతో ఘనంగా రథోత్సవం నిర్వహించారు. ఈ రథోత్సవమును తిలకించేందుకు తదితర గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని రథోత్సవమును తిలకించారు. ఈరోజు కార్యక్రమంలో అయిన ముక్కుల తిమ్మాపురం గ్రామాల ప్రజలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి 1000 రోజుల్లో పోషకాహారం కీలకం : ఎండిఓ జయమణి




సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్): శానంపూడి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో నిన్న గురువారం ఏడవ పౌష్టికార వారోత్సవం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి శ్రీమతి జయమణి అధ్యక్షతన, మహిళా శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ ఎస్.కె. రిజ్వాన ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జయమణి మాట్లాడుతూ, గర్భస్థ దశ నుండి రెండు సంవత్సరాల వయస్సు వరకు ఉండే పిల్లల కోసం మొదటి 1000 రోజులు చాలా కీలకమని పేర్కొన్నారు. ఈ సమయంలో సరైన పోషణ, వైద్య సేవలు అందించటమే లక్ష్యంగా ప్రభుత్వం పౌష్టికార కార్యక్రమాన్ని అమలు చేస్తోందని వివరించారు. లబ్ధిదారులు తమ పేరును పోషణ ట్రాకర్లో స్వయంగా నమోదు చేసుకునే విధానం పై అవగాహన కల్పించారు.సూపర్వైజర్ రిజ్వానా మాట్లాడుతూ, ఈ పౌష్టికార వారోత్సవం ఈ నెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహించబడుతుందని, అందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గర్భవతుల్లో రక్తహీనత నివారణ కోసం ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు అందించబడతాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా శ్యామ్ మేడం మాట్లాడుతూ, పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి ఎన్.ఆర్.సీ సెంటర్లకు పంపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు సుమతి, ఉపాధ్యాయులు రాధా మాధవి, మైరిహార్ కార్యదర్శి సాంబశివరావు, నయోమి, ఆరోగ్య పర్యవేక్షకులు సయ్యద్ మసూద్ అలీ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి గుడికి విరాళం



లేపాక్షి మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్ ) : మండల పరిధిలో ఉన్న కంచిసముద్రం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణనికి తనవంతు గా ?10,116 విరాళంగా అదించిన కంచి సముద్రం వైఎస్ఆర్సీపీ యూత్ లీడర్ కందూరు నాగేంద్ర రెడ్డి ఇంతే కాకుండా మరింత సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహర్షి వాల్మీకి బోయ సంఘం జిల్లా యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ గా కె.టి నరేంద్ర



లేపాక్షి మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్ ) : లేపాక్షి మండల పరిధిలోని కంచి సముద్రం గ్రామానికి చెందిన నరేంద్రను ఈరోజు మహర్షి వాల్మీకి బోయ సంఘం జిల్లా యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ గా లేపాక్షి మండలం కంచిసముద్రం కే.టి. నరేంద్ర నియమితులయ్యారు .ఈ మేరకు గురువారం మహర్షి వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే ప్రభాకర్ ఉపాధ్యక్షులు ఎస్ మహేష్ కుమార్ ప్రధాన కార్యదర్శి జక్కల శ్రీనివాస్ రావు నియామకపు ఉత్తర్వులు వెలువరించారు. ఈ సందర్భంగా నరేంద్ర విలేకరులతో మాట్లాడుతూ నాపై నమ్మకం ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా సమర్థవంతంగా నిర్వహిస్తానని యువతరాని కలుపుకొని బోయ వాల్మీకి సమస్యలను పరిష్కరించడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పత్రిక ముఖంగా తెలియజేస్తూ.. ఈ బాధ్యత నాకు రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియ చేసుకున్నారు.

## ఐఎన్టిఎస్ఓ పరీక్షలలో శ్రీ చైత్య విశార్థుల ప్రతిభ




శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతి సంవత్సరం నిర్వహించే ఇండియన్ నేషనల్ టాలెంటెడ్ సెర్చ్ ఒలింపియాడ్ పరీక్షలలో శ్రీచైతన్న విద్యార్థులు గొప్ప ప్రతిభను చూపుతున్నారు.అదే విధంగా ఈ సంవత్సరం జరిగిన ఐఎన్ఎస్టిఓ లెవల్ - 1 లో గెలుపొందిన విద్యార్థులు లెవల్ - రాయగా అందులో లేఖనా స్థాయి (ఎస్ 5) 6 వ తరగతి విదార్థిని మొదటి బహుమతిని సాధించి లిన్నోవ ట్యాబ్ ను బహుమతి గా అందుకున్నది ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రూపాదేవి మాట్లాడుతూ మంచి ప్రతిభలో మొదటి బహుమతిని సాధించిన లేఖన స్తాయిని అభినందించారు.రెండవ బహుమతి మోక్షిత -3, దాలిత్య-4వ తరగతి,నాల్గవ బహుమతిగా యోనారిక -5ద తరగతి చరిష్మ -7వ తరగతి,చరణ్ తేజారెడ్డి - 4వ తరగతి, మూడవ బహుమతి 5ద వ బహుమతిగా రిక్షిల్- 5వ తరగతి,చేతన- 9వ తరగతి గెలిపొందారని తెలిపారు.సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు మింగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి నిర్వహించే ఈ అయ్యన్టిఎస్ఓ పరీక్షలు శ్రీకాళహస్తి శ్రీ చైతన్య 2వ బ్రాంచ్ విద్యార్థులు 750 సెలక్షన్స్ వచ్చిన్నందుకు చాలా అనందంగా ఉందని తెలిపి విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జులు త్రివేణి, కల్పన, డీన్ సుబ్రమ్మణం, అయ్యన్ఎస్టి ఓ ఇన్చార్జులు గాయత్రి, భువనేశ్వరి, హై స్కూల్ కో-ఆర్డియేటర్ బాలజీ,కో-ఆర్డినేటర్ లావణ్య తదితరులుపాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమంలో జనసేన నాయకులు



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు(శుభోదయం న్యూస్) : శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో పట్టణం నందు ప్రతి గురువారం మధ్యాహ్నం ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. 39 వ వారం అన్నదానం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్రశేఖర్,రిటైర్డ్ ఎమ్మార్వో చంద్రశేఖర్,పట్టణ ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి,వెంకటరమణ యాదవ్,దినేష్ సురేష్,లక్ష్మణ్, ముని చంద్ర,దినేష్ సాయి,చందు, నవీన్,వెంకటయ్య,రాజా,వీర మహిళలు,లక్ష్మి, రాజ్యలక్ష్మి,శారద,గాయత్రి ,బత్తేమ్మ, పాల్గొన్నారు

# పాలస్తీనాకు ఫ్రాన్స్ మద్దతు : మాక్రాన్




పారిస్ : ఇజ్రాయిల్ దళాలు గాజాపై వరుస దాడులకు తెగబడుతూనే ఉంది. ఈ దాడుల వల్ల వేలాది మంది పాలస్తీనియన్లను ఇజ్రాయిల్ హతమార్చిన సంగతి తెలిసిందే. ఇజ్రాయిల్ తలపెట్టిన ఈ మారణహోమంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ పాలస్తీనాకే మద్దతు తెలిపారు. పాలస్తీనా భూభాగం కోసం ఇజ్రాయిల్ దాడులు చేస్తున్న ఈ తరుణంలో.. పాలస్తీనా భూభాగం.. పాలస్తీనియన్లకే దక్కాలని.. ఆ విధమైన చర్చలు త్వరలోనే జరుగుతాయని మాక్రాన్ వెల్లడించారు. బుధవారం ఆయన ఫ్రాన్స్ 5 టెలివిజన్‌తో మాట్లాడుతూ.. 'జూన్‌లో జరిగే ఐక్యరాజ్యసమితి సమావేశానికి ఫ్రాన్స్, సౌదిఅరేబియాతో కలిసి అధ్యక్షత వహిస్తుంది. ఈ సమావేశంలో ఇజ్రాయిల్– పాలస్తీనా వివాదంపై మాట్లాడనున్నాం. పాలస్తీనా ఏర్పాటు దిశగా ప్రయత్నాలు చేయనున్నాం.ఈ వివాదాన్ని చివరి దశకు తేనున్నాం' అని ఆయన అన్నారు. అలాగే తాను ఎవరినో సంతోషపెట్టడానికి ఈ ప్రయత్నాలు చేయడం లేదని.. పాలస్తీనా భూభాగం.. వాస్తవానికి పాలస్తీనియన్లకే దక్కాలి. అది వారి హక్కు. పాలస్తీనా ఏర్పాటే సరైనది.. అందుకే తాను ఈ విధమైన ప్రయత్నాలు చేస్తున్నానని మాక్రాన్ మీడియాకు వెల్లడించారు. కాగా, పాలస్తీనా ప్రజల హక్కులను కాపాడడం కోసం ఇజ్రాయిల్– పాలస్తీనా రెండు దేశాలుగా గుర్తించడం.. సమస్యను ఆ దిశగా పరిష్కరించడం అన్నది ఫ్రాన్స్ వేసిన ముందడుగు అని పాలస్తీనా విదేశాంగ మంత్రి అఘాబెకియన్ షాహిన్ మీడియాకు వెల్లడించారు. మరోవైపు పాలస్తీనాకు గుర్తింపు లభిస్తే అది హమాస్‌కు ప్రోత్సాహాన్నిస్తుందని.. ఈ చర్యను ఖండిస్తున్నట్లు ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి గిడియన్ సార్ తెలిపారు.

# మోడీ, బిజెపిలు కులగణనకు వ్యతిరేకం



పాట్నా : ప్రధాని మోడీ, బిజెపిలు కులగణనకు వ్యతిరేకమని ఆర్‌జెడి నేత తేజస్వియాదవ్ ఆరోపించారు. ఈ విషయంపై ఆయన ఈరోజు మీడియాతో మాట్లాడుతూ.. 'దేశవ్యాప్తంగా కలగణన చేపట్టాలి. కానీ ప్రధాని మోడీ, బిజెపిలు కులగణనకు వ్యతిరేకిస్తున్నారు. అందుకే కులగణన జరగడం లేదు. ఎప్పుడైతే దేశం యొక్క వాస్తవిక చిత్రం ముందుకు వస్తుందో.. అప్పుడు వారి హిందూ– ముస్లిం రాజకీయాలు అంతమవుతాయి' అని ఆయన అన్నారు. కాగా, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ బుధవారం కేంద్రం కులగణన నిర్వహించనందుకు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో గిరిజనులు, దళితులు, బలహీనవర్గాలను మోడీ ప్రభుత్వం గౌరవించడం లేదు. దేశంలో మైనార్టీల వాటాను తెలుసుకునేందుకు కులగణన చేపట్టమని తాము డిమాండ్ చేస్తే.. మోడీ, ఆర్‌ఎస్‌ఎస్‌లు కులగణనను వ్యతిరేకిస్తున్నాయి. ఎందుకంటే ఈ దేశంలో మైనార్టీలకు లభించే వాటాను వెల్లడించడానికి వారు ఇష్టపడరు అని రాహుల్ ఆరోపించారు.

# పంజాబ్, హర్యానా, ఢిల్లీలో రాబోయే రెండు రోజుల్లో వర్షాలు



న్యూఢిల్లీ : గత రెండు రోజులుగా వాయువ్య భారతదేశంలో పగలు, రాత్రిపూట ఉష్ణోగ్రతలు కూడా ఎక్కువగా నమోదయ్యాయి. సాధారణ ఉష్ణోగ్రతల కంటే అధికంగా నమోదయ్యాయి. అయితే ఢిల్లీ, హర్యానాలు రాబోయే రెండు రోజులు వేడి నుంచి ఉపశమనం కలిగే అవకాశం ఉంది. శుక్రవారం, శనివారం ఉరుములతో కూడిన వర్షం కురవనుందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఇక వర్షం కురిసన తర్వాత ఉష్ణోగ్రతలు స్వలంగా తగ్గే అవకాశం ఉంది. మరలా ఏప్రిల్ 15 తర్వాత పంజాబ్, హర్యానా, ఢిల్లీలో వేడిగాలులు మళ్లీ పెరిగే అవకాశం ఉందని ఐఎండి అంచనా వేసింది. రాబోయే 24 గంటల్లో వాయువ్య భారతదేశం, గుజరాత్, మహారాష్ట్రలలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం లేదు. ఇక ఆ తర్వాత రెండురోజులు 2–4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత పెరిగే అవకాశం ఉందని ఐఎండి తెలిపింది.

# అసలు ఈ సెక్షన్లు ఎలా వర్తిస్తాయి?..
# సూళ్లూరుపేట పోలీసులపై హైకోర్టు ఆగ్రహం




అమరావతి, : సినీ నటుడు పోసాని కృష్ణమురళికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఊరట లభించింది. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడిపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారన్న కేసులో సూళ్లూరుపేట పోలీసులు పోసానిని విచారణకు పిలిచిన సంగతి తెలిసిందే. అయితే ఈ కేసులో తదుపురి చర్యలు నిలిపివేస్తూ ఉన్నత న్యాయస్థానం స్టే జారీ చేసింది. సూళ్ళూరు పేట పోలీసులు నమోదు చేసిన కేసుకు సంబంధించి హైకోర్టులో పోసాని క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. గురువారం ఈ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం.. కేసుపై తదుపరి చర్యలు నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అదే సమయంలో కేసులో విచారణ అధికారిగా ఉన్న సీఐ మురళీ కృష్ణపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ ఆదేశాలను మీరి దర్యాప్తు అధికారి వ్యవహరించారని, కేసులో అదనంగా 111 సెక్షన్ పాటు మహిళను అసభ్యంగా చిత్రీకరించారని సెక్షన్లు నమోదు చేశారని పేర్కొంది. అసలు ఈ సెక్షన్లు ఎలా వర్తిస్తాయని ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. సీఐ మురళీ కృష్ణకు ఫాం–1 నోటీసు జారీ చేసింది. రిప్లై కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం ఇస్తూ ఈ నెల 24కి పోసాని పిటిషన్‌పై విచారణ వాయిదా వేసింది.

# పేదలపై భరించలేని గ్యాస్‌బండ భారం



గృహ అవసరాలకు వినియోగించే వంట గ్యాస్ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం ఉన్నట్టుండి ఏప్రిల్ 8 నుంచి రూ. 50 చొప్పున పెంచి వెంటనే అమలులోకి తెచ్చింది. దీని వలన దేశంలో 32.85 కోట్ల గృహ వినియోగదారులైన పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారం పడింది. సిలిండర్ ధరను కడపటిసారి 2024లో పెంచారు. దాంతో పాటు పెట్రోలు, డీజిల్ ధరల భారం ప్రజలపై పడకుండా చమురు కంపెనీలే భరిస్తాయని లీటరుకు రెండు రూపాయలు పెంచింది. మండుతున్న వేసవిలో నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలకు తోడు గ్యాస్ సిలిండర్ ధర పెరగడంతో మూల్గే నక్కపై తాటిపండు పడినట్లయింది. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ హైదరాబాదులో రూ. 855 ఉండగా అది నేటి నుంచి రూ. 905 కానుంది. ముడిచమురు ధర తగ్గినా దేశంలో చమురు ఉత్పత్తుల ధరలను ఆయిల్ కంపెనీలు తగ్గించడం లేదు. దీనికి ప్రభుత్వం నుంచి సరైన సమాధానం లేదు. వంట గ్యాస్ ధరను పెంచడం వల్ల బడుగులపై పిడుగు పడినంత భారం పడుతుందనడంలో అతిశయోక్తి లేదు. గ్యాస్ వినియోగంలోకి వచ్చిన తర్వాత అన్నివర్గాల ప్రజలు ఈ ఇంధనాన్నే ఎక్కువగా వాడుతున్నారు. ఇందుకు చవకగా లభించడం, ఆదా కావడం ముఖ్య కారణం. ఇప్పుడు నరేంద్ర మోడీ ప్రభుత్వం సిలిండర్ పై రూ. 50లు పెంచి పేద ప్రజల ఆశలను కరిగించేస్తుంది. కార్పొరేట్ పెట్టుబడిదారులు గ్యాస్ సిలిండర్లపై ధరలు పెంచాలని మోడీ ప్రభుత్వంపై గత కొంతకాలం నుండి ఒత్తిడి చేస్తూనే ఉన్నారు. ప్రస్తుతం నాలుగు సంవత్సరాల వరకు ఎన్నికలు లేనందున కార్పొరేట్లకు తలవొగ్గి దేశజనాభాలో నాలుగో వంతు పేద మధ్యతరగతి ప్రజలపై ఒకేసారి రూ. 50 లు పెంచడానికి పూనుకున్నది. ఈ పెరుగుదల వలన కేంద్ర ప్రభుత్వానికి రూ. 36 వేల కోట్లు అదనంగా రాబట్టుకుంటుంది. దీన్ని అన్ని వర్గాలు ఖండిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం గ్యాస్ కనెక్షన్ల సంఖ్య 1,42,72,200. అందులో 42.90 లక్షల మందికి ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద రూ. 500కే సిలిండర్‌ను పంపిణీ చేస్తున్నది. ధరలు ఎంత పెరిగినా ఆయా లబ్ధిదారులకు ప్రభుత్వం అదే ధరకు సిలిండరును సరఫరా చేస్తామని హామీ ఇచ్చింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వంపై రూ. 21 కోట్ల ప్రతినెల అదనం భారం పడుతుంది. మహాలక్ష్మిలబ్ధిదారులు కాకుండా మిగిలిన వినియోగదారులు 99,82,200 మంది ఉన్నారు. వారికి ఎలాంటి రాయితీ లేనందున ఒక్కొక్క సిలిండర్‌పై రూ. 50లు చొప్పున వారు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో ప్రతినెల రూ. 50 కోట్ల భారం మోడీ ప్రభుత్వం మోపింది. ఇటు రాష్ట్ర ప్రభుత్వంపై కలిపి ప్రతి నెల రూ. 71 కోట్లకు పైగా భారం పడుతుంది. ఉజ్వల పథకం కింద లబ్ధిదారులకు కూడా రూ. 50 లు చెల్లించాల్సి ఉంటుందని వారు ప్రస్తుతం రూ. 503 నుంచి రూ. 553 కు పెరిగింది. పంపిణీ కేంద్రాలనుంచి దూరాన్ని బట్టి రవాణా చార్జీలను పరిగణనలోనికి తీసుకుంటే పలు జిల్లా కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో ఇంకాస్త ఎక్కువ ధర పడుతుంది. ఉదాహరణకు నల్లగొండలో సిలిండర్ ధర రూ. 877 ఉండగా అది ఇప్పుడు రూ. 927 కు చేరింది. విజయవాడలో సిలిండర్ ధర రూ. 825.50 నుంచి రూ. 875.50 కి పెరిగింది. ఇప్పటికే దేశంలో పెరుగుతున్న రోజువారీ నిత్యావసర వస్తువుల ధరలు అడ్డుఅదుపు లేకుండా పెరిగిపోతుంటే.. పేదలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ధరలను పెంచుతున్న మోడీ సర్కార్ తీరుపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తంచేస్తున్నారు. గతంలో ఎదురైన నష్టాలను పూడ్చుకోవటంలో భాగంగా ప్రభుత్వం వంట గ్యాస్ ధరలను పెంచింది. భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతికూల ఆర్థిక, వాణిజ్య పరిస్థితుల నేపథ్యంలో మోడీ సర్కారు ధరల పెంపు నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

# పేదలపై భరించలేని గ్యాస్‌బండ భారం



గృహ అవసరాలకు వినియోగించే వంట గ్యాస్ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం ఉన్నట్టుండి ఏప్రిల్ 8 నుంచి రూ. 50 చొప్పున పెంచి వెంటనే అమలులోకి తెచ్చింది. దీని వలన దేశంలో 32.85 కోట్ల గృహ వినియోగదారులైన పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారం పడింది. సిలిండర్ ధరను కడపటిసారి 2024లో పెంచారు. దాంతో పాటు పెట్రోలు, డీజిల్ ధరల భారం ప్రజలపై పడకుండా చమురు కంపెనీలే భరిస్తాయని లీటరుకు రెండు రూపాయలు పెంచింది. మండుతున్న వేసవిలో నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలకు తోడు గ్యాస్ సిలిండర్ ధర పెరగడంతో మూల్గే నక్కపై తాటిపండు పడినట్లయింది. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ హైదరాబాదులో రూ. 855 ఉండగా అది నేటి నుంచి రూ. 905 కానుంది. ముడిచమురు ధర తగ్గినా దేశంలో చమురు ఉత్పత్తుల ధరలను ఆయిల్ కంపెనీలు తగ్గించడం లేదు. దీనికి ప్రభుత్వం నుంచి సరైన సమాధానం లేదు. వంట గ్యాస్ ధరను పెంచడం వల్ల బడుగులపై పిడుగు పడినంత భారం పడుతుందనడంలో అతిశయోక్తి లేదు. గ్యాస్ వినియోగంలోకి వచ్చిన తర్వాత అన్నివర్గాల ప్రజలు ఈ ఇంధనాన్నే ఎక్కువగా వాడుతున్నారు. ఇందుకు చవకగా లభించడం, ఆదా కావడం ముఖ్య కారణం. ఇప్పుడు నరేంద్ర మోడీ ప్రభుత్వం సిలిండర్ పై రూ. 50లు పెంచి పేద ప్రజల ఆశలను కరిగించేస్తుంది. కార్పొరేట్ పెట్టుబడిదారులు గ్యాస్ సిలిండర్లపై ధరలు పెంచాలని మోడీ ప్రభుత్వంపై గత కొంతకాలం నుండి ఒత్తిడి చేస్తూనే ఉన్నారు. ప్రస్తుతం నాలుగు సంవత్సరాల వరకు ఎన్నికలు లేనందున కార్పొరేట్లకు తలవొగ్గి దేశజనాభాలో నాలుగో వంతు పేద మధ్యతరగతి ప్రజలపై ఒకేసారి రూ. 50 లు పెంచడానికి పూనుకున్నది. ఈ పెరుగుదల వలన కేంద్ర ప్రభుత్వానికి రూ. 36 వేల కోట్లు అదనంగా రాబట్టుకుంటుంది. దీన్ని అన్ని వర్గాలు ఖండిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం గ్యాస్ కనెక్షన్ల సంఖ్య 1,42,72,200. అందులో 42.90 లక్షల మందికి ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద రూ. 500కే సిలిండర్‌ను పంపిణీ చేస్తున్నది. ధరలు ఎంత పెరిగినా ఆయా లబ్ధిదారులకు ప్రభుత్వం అదే ధరకు సిలిండరును సరఫరా చేస్తామని హామీ ఇచ్చింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వంపై రూ. 21 కోట్ల ప్రతినెల అదనం భారం పడుతుంది. మహాలక్ష్మిలబ్ధిదారులు కాకుండా మిగిలిన వినియోగదారులు 99,82,200 మంది ఉన్నారు. వారికి ఎలాంటి రాయితీ లేనందున ఒక్కొక్క సిలిండర్‌పై రూ. 50లు చొప్పున వారు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో ప్రతినెల రూ. 50 కోట్ల భారం మోడీ ప్రభుత్వం మోపింది. ఇటు రాష్ట్ర ప్రభుత్వంపై కలిపి ప్రతి నెల రూ. 71 కోట్లకు పైగా భారం పడుతుంది. ఉజ్వల పథకం కింద లబ్ధిదారులకు కూడా రూ. 50 లు చెల్లించాల్సి ఉంటుందని వారు ప్రస్తుతం రూ. 503 నుంచి రూ. 553 కు పెరిగింది. పంపిణీ కేంద్రాలనుంచి దూరాన్ని బట్టి రవాణా చార్జీలను పరిగణనలోనికి తీసుకుంటే పలు జిల్లా కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో ఇంకాస్త ఎక్కువ ధర పడుతుంది. ఉదాహరణకు నల్లగొండలో సిలిండర్ ధర రూ. 877 ఉండగా అది ఇప్పుడు రూ. 927 కు చేరింది. విజయవాడలో సిలిండర్ ధర రూ. 825.50 నుంచి రూ. 875.50 కి పెరిగింది. ఇప్పటికే దేశంలో పెరుగుతున్న రోజువారీ నిత్యావసర వస్తువుల ధరలు అడ్డుఅదుపు లేకుండా పెరిగిపోతుంటే.. పేదలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ధరలను పెంచుతున్న మోడీ సర్కార్ తీరుపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తంచేస్తున్నారు. గతంలో ఎదురైన నష్టాలను పూడ్చుకోవటంలో భాగంగా ప్రభుత్వం వంట గ్యాస్ ధరలను పెంచింది. భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతికూల ఆర్థిక, వాణిజ్య పరిస్థితుల నేపథ్యంలో మోడీ సర్కారు ధరల పెంపు నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

# గ్రీన్ హౌస్ దిశగా 'సాగు'దాం!



మన దేశ జనాభా శరవేగంగా పెరుగుతోంది. దీనికి అనుగుణంగా ఆహారోత్పత్తి పెరగవలసిన అవసరం ఉంది. అయితే దేశంలో 90% మంది సాంప్రదాయ వ్యవసాయం చేస్తున్నారు. ఈ సంప్రదాయ వ్యవసాయంలో అనిశ్చిత వర్షాలు, కరువులు, వరదలు, ఇతర వాతావరణ వైపరీత్యాలు వలన పంటలను నాశనం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఉష్ణోగ్రతలు పెరగడం వలన పంటల దిగుబడి తగ్గిపోతుంది. వ్యవసాయానికి అవసరమైన నీరు తగ్గిపోవడం వలన పంటలు ఎండిపోతున్నాయి. భూగర్భ జలాలు తగ్గిపోవడం వలన లోతుగా బోర్లు వేస్తున్నారు. రసాయన ఎరువులు, పురుగు మందులను అధికంగా ఉపయోగించడం వలన నేల సారం తగ్గిపోతుంది. పర్యావరణం కలుషితం అవుతున్నది. నేల కోత వలన, పంటలను తెగుళ్ళు, వ్యాధులు ఆశించడం వలన పంటల దిగుబడి తగ్గిపోతున్నది. కార్మికుల వేతనాలు పెరగడం వలన ఉత్పత్తి ఖర్చులు పెరుగుతున్నాయి. ఆధునిక వ్యవసాయ పద్ధతుల గురించి రైతులకు తగినంత అవగాహన ఉండదు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం వలన దిగుబడి పెరుగుతుందని రైతులకు తెలియదు. ఈ సవాళ్లను అధిగమించడానికి, రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించాలి. ఇందులో గ్రీన్ హౌస్ వ్యవసాయం చెప్పుకోదగినది. గ్రీన్‌హౌస్ వ్యవసాయం అంటే నియంత్రిత వాతావరణంలో పంటలను పండించడం. గ్రీన్‌హౌస్‌లు ఉష్ణోగ్రత, తేమ, ఇతర అంశాలను నియంత్రించడానికి సాంకేతికతను ఉపయోగించి ఆదర్శవంతమైన పరిస్థితులను సృష్టించడం. ప్రత్యేకంగా తయారు చేసిన ఒక కట్టడంలో పంటలను పండిస్తారు. ఇది సాధారణంగా గాజు లేదా ప్లాస్టిక్ వంటి పారదర్శక పదార్థాలతో నిర్మించబడి ఉంటుంది. దీని వలన సూర్యరశ్మి లోపలికి ప్రసరించి లోపల వేడిని నిలుపుతుంది. ఈ వేడి వలన మొక్కలు వేగంగా, ఆరోగ్యంగా పెరుగుతాయి. గ్రీన్‌హౌస్ వ్యవసాయ ముఖ్య ఉద్దేశం పంటలకు అనుకూలమైన వాతావరణ పరిస్థితులను సృష్టించడం. సూర్యుని కాంతి పైకప్పు ద్వారా లోపలికి ప్రవేశించి భూమిని, మొక్కలను వేడి చేస్తుంది. ఈ వేడిని పైకప్పు బయటికి పోకుండా నిరోధించడం వలన లోపల ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఈ ప్రక్రియనే గ్రీన్‌హౌస్ ప్రభావం అంటారు. లోపల ఉష్ణోగ్రత, తేమ, కాంతి, గాలి ప్రసరణ వంటి వాతావరణ పరిస్థితులను నియంత్రించే అవకాశం ఉండడం మూలాన పంటలకు అనుకూలమైన పరిస్థితులను కల్పించి దిగుబడి పెరుగుతుంది. కాలానుగుణ వైవిధ్యాలతో సంబంధం లేకుండా, గ్రీన్‌హౌస్ వ్యవసాయం ఏడాది పొడవునా పంటల సాగును అనుమతిస్తుంది. నియంత్రిత వాతావరణాన్ని అందించడం ద్వారా గ్రీన్ హౌస్‌లలో మొక్కల పెరుగుదలకు అనువైన పరిస్థితులను నిర్వహించవచ్చు. పెరుగుతున్న కాలాన్ని పొడిగించడం ద్వారా మరింత స్థిరమైన, ఊహించదగిన ఆహార సరఫరా నిర్ధారించబడుతుంది. ఇది వాతావరణ అంతరాయాలకు గురయ్యే అవకాశాన్ని తగ్గిస్తుంది. ఆఫ్–సీజన్‌లో కూడా రైతులు తమ పంటలను వైవిధ్యపరచగల, మార్కెట్ డిమాండ్‌లను తీర్చగల సామర్థ్యం ఫలితంగా మెరుగైన ఆహార భద్రత ఏర్పడుతుంది. ఈ పద్ధతిలో నేలకోతకు గురికాదు. పంటలను తెగుళ్ళు, వ్యాధులు, వాతావరణ వైపరీత్యాల నుండి రక్షించవచ్చు. తక్కువ భూమిలో ఎక్కువ దిగుబడి పొందవచ్చు. గ్రీన్‌హౌస్ వ్యవసాయం పంట ఉత్పత్తిని పెంచుతుంది. బహిరంగ ప్రదేశంలో పంటలను పండించడం కంటే చదరపు అడుగుకు ఎక్కువ మొక్కలను పెంచవచ్చు. ఇది పంటలకు హాని కలిగించే పక్షులు, ఇతర జంతువుల నుండి పంటలను దూరం ఉంచుతుంది. అధిక విలువైన, వాతావరణ నియంత్రణ అవసరమయ్యే పంటలకు అనుకూలంగా ఉంటుంది. కొన్ని పంటలు గ్రీన్ హౌస్ వాతావరణంలో బాగా పెరుగుతాయి. టమోటాలు, దోసకాయలు, మిరపకాయలు, కరివేపాకు, గులాబీలు, లిల్లీలు, స్ట్రాబెర్రీలు, ద్రాక్ష, పుచ్చకాయలు, ఔషధ మొక్కలు, నారు మొక్కలకు గ్రీన్ హౌస్ వ్యవసాయం మరింత అనుకూలంగా ఉంటుంది. ఎక్కువ నీరు అవసరమైన వరి పంటకు, ఎక్కువ స్థలం, సూర్యరశ్మి అవసరమైన చెరకు, పత్తి పంటలకు, లోతైన నేల అవసరమైన వేరుశనగ, క్యారెట్ వంటి వాటికి, తక్కువ విలువైన పంటలను గ్రీన్‌హౌస్‌లో పండించడం లాభదాయకం కాదు. ఇటువంటి వాటికి గ్రీన్ హౌస్ వ్యవసాయం అంత ఆచరణీయం కాదు. అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొన్ని ప్రతికూలతలు కూడా ఉన్నాయి. గ్రీన్ హౌస్ నిర్మాణం, పరికరాల నిర్వహణకు అధిక పెట్టుబడి అవసరం. చిన్న, సన్నకారు రైతులకు ఇది చాలా ఖర్చుతో కూడుకున్నది. రైతులకు తగిన సాంకేతిక నైపుణ్యాలు లేవు. ఈ రంగానికి సంబంధించి మన దేశంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఇంకా పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాలేదు. గ్రీన్ హౌస్ లోపల ఉష్ణోగ్రత, తేమ, కాంతిని నియంత్రించడానికి విద్యుత్, నీరు అవసరం. లోపల తేమ, వెచ్చని వాతావరణం వలన తెగుళ్ళు, వ్యాధులు త్వరగా వ్యాప్తి చెందుతాయి. కావలసిన ఉష్ణోగ్రతలను నిర్వహించడానికి, కాంతిని అందించడానికి వెంటిలేషన్ కోసం చాలా విద్యుత్తు అవసరం. ఇది శక్తి వినియోగాన్ని పెంచుతుంది. ఇది పర్యావరణానికి హానికి దారి తీయవచ్చు. ఈ సవాళ్లను అధిగమించడానికి, ప్రభుత్వాలు, రైతులు, పరిశోధకులు కలిసి పనిచేయాలి. మన దేశంలో గ్రీన్‌హౌస్ వ్యవసాయం వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ అగ్రదేశాలతో పోల్చితే మన దేశ వాటా ఇంకా పరిమితంగానే ఉంది. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. గ్రీన్‌హౌస్ వ్యవసాయ విస్తీర్ణం ఇతర దేశాలతో పోలిస్తే తక్కువగా ఉంది. అధిక పెట్టుబడి పెట్టడం లేదు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఇంకా పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాలేదు. దీని వలన రైతులు పూర్తి స్థాయిలో లాభాలు పొందలేకపోతున్నారు. ప్రభుత్వం గ్రీన్ హౌస్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నప్పటికీ సహకారం మాత్రం అంతంత మాత్రమే ఉంది. పండించిన పంటలను మార్కెట్ చేయడం, విక్రయించడం ఒక సవాలుగా ఉంది. మన దేశంలో గ్రీన్ హౌస్ వ్యవసాయంలో తన వాటాను పెంచుకోవడానికి ఈ సవాళ్ళన్నీ అధిగమించాలి. ఈ పద్ధతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ఇంకా అధికంగా ప్రభుత్వం రాయితీలు, సబ్సిడీ అందించాలి. ముఖ్యంగా, చిన్న, సన్నకారు రైతులను దృష్టిలో ఉంచుకొని బ్యాంకులు, ఆర్థిక సంస్థలు తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వాలి. ఈ చర్యల ద్వారా భారత దేశం గ్రీన్‌హౌస్ వ్యవసాయంలో తన వాటాను పెంచుకోవచ్చు. భారతదేశంలో గ్రీన్ హౌస్ వ్యవసాయం భవిష్యత్తు చాలా ఆశాజనకంగా ఉంది. గ్రీన్ హౌస్ వ్యవసాయం రానున్న రోజులలో విస్తృతంగా వ్యాప్తి చెందుతుందని అంచనా వేస్తున్నారు. గ్రీన్ హౌస్‌లలో సెన్సార్లు, ఆటోమేషన్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించబడుతుంది. గ్రీన్ హౌస్ వ్యవసాయం నీటిని ఎరువులను సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా సుస్థిర వ్యవసాయానికి దోహదం చేస్తుంది. తక్కువ స్థలంలో ఎక్కువ దిగుబడిని పొందడానికి వర్టికల్ ఫార్మింగ్ పద్ధతులు ఉపయోగించబడతాయి. నగరాల్లో గ్రీన్ హౌస్‌లను ఉపయోగించి పంటలను పండించడం పెరుగుతుంది. ఇప్పటికే గ్రీన్ హౌస్ వ్యవసాయం అనేక రాష్ట్రాలలో విస్తరిస్తోంది. కూరగాయలు, పువ్వులు, ఇతర విలువైన పంటలను పండిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెంది, ప్రభుత్వ సహకారం పెరిగితే ఈ రంగం మరింత వృద్ధి చెందుతుంది. సుస్థిర వ్యవసాయ పద్ధతులు, సమర్థవంతమైన నీటి యాజమాన్యంపై దృష్టి సారించడం ద్వారా పర్యావరణ ప్రభావాలను తగ్గించవచ్చు.